


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శుక్రవారం 29, నవంబర్ 2024 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-

## సెకి ఒప్పందంలో

# అవినీతి ప్రశ్నే లేదు

### మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్.



**అక్షరవిజేత, అమరావతి**

ఒప్పందం జరిగింది కేంద్ర ప్రభుత్వం(సెకి), రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రమేనని.. ఏపీ చరిత్రలోనే నిలిచిపోయే అత్యంత చవకైన ఈ ఒప్పందంపై బురద జల్లుతూ రాతలు రాయడం ఆశ్చర్యం కలిగిస్తోందని అన్నారు మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్. తాడేపల్లిలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ. రైతులకు ఉచిత కరెంట్ అనేది ఒక కల. దీనివల్ల రైతుల పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయి. బాబు హయాంలో డిస్కంల పరిస్థితి దయనీయంగా మారింది. డిస్కంలను నిర్వీర్యం చేశారాయన. చంద్రబాబు చేసిన సోలార్ పవర్ ఒప్పందాలు రూ. 5.90తో చేసుకున్నారు. డిస్కంల అప్పులను 86 వేల కోట్లకు పెంచారు. మా హయాంలో డిస్కంలను నిలబెట్టే ప్రయత్నం చేశాం. పగటి పూటే రైతులకు 9 గంటల కరెంట్

-మిగతా 2లో



## రైతులకు పంగనామాలు పెట్టినందుకా


# విజయోత్సవాలు

- ప్రజాపాలన ఉత్సవాలపై కెటిఆర్ ఆగ్రహం
- సిగ్గు లేదా జీడిగింజా అంటే..
- నల్లగున్న నాకేం సిగ్గు అన్నదంట అనేచందంగా కాంగ్రెస్ పాలన
- ఒక వైపు రైతుల భరోసాకు టోకరా
- మరో వైపు దిలావర్ పూర్ లో దమనకాండ
- రామన్నపేటలో రావణకాష్టం
- ఇక లగచర్లలో అల్లుడి కోసం గిరిజనుల జైళ్ల పాలు
- అబద్దానికి అంగీ, లాగు తొడిగితే అది కాంగ్రెస్ సర్కార్
- ట్విట్టర్ వేదికగా రేవంత్ సర్కార్ కు కెటిఆర్ చురకలు

వివరాలు 2లో..

# రేవంత్ పై పార్లమెంట్‌లో ప్రివిలేజ్ మోషన్ నోటీస్ ఇస్తాం

- మూసీ పునర్జీవనంలో అక్కడొక మాట.. ఇక్కడొక మాట
- మూసీ ప్రక్షాళనపై బహిరంగ చర్చకు సిద్ధం
- రంగనాయక భూ ఆక్రమణలపై విచారణ జరపండి
- రేవంత్ పై హరీశ్ రావు సవాల




**అక్షరవిజేత, హైదరాబాద్ :**

ప్రజలనే కాదు.. పార్లమెంట్‌ను సైతం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తీన్నీరు హరీష్‌రావు ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, మల్లన్నసాగర్‌లో తాను భూములు ఆక్రమిస్తే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రేవంత్ చేతిలోనే ఉందని, వెంటనే విచారణ చేయాలని సవాల్ విసిరారు.

వివరాలు 2లో..



# డబుల్ డెక్కర్ మెట్రో ట్రైన్స్ రెడీ

**అక్షరవిజేత, హైదరాబాద్ :**

హైదరాబాద్ మెట్రో రైలు కల నెరవేరింది. కానీ నగరమంతా మెట్రో సేవలు విస్తరించేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇక నగరంలో ఏ మూలన నుండైనా రాకపోకలు యమ ఫాస్ట్ గా సాగిపోతాయి. అంతేకాదు.. రెండో దశ మెట్రో ప్రాజెక్ట్ లో భాగంగా మరో గుడ్ న్యూస్ కూడా నగరవాసులకు ఉంది. అదేంటో తెలుసా.. అండర్ గ్రౌండ్ మార్గంలో మెట్రోలో ప్రయాణించే సదుపాయం కూడా రాబోతోంది. ఇప్పటి వరకు ఢిల్లీకి పరిమితమైన ఈ సదుపాయం.. హైదరాబాద్ నగరవాసుల ముందుకు రాబోతోంది.

-మిగతా 2లో

# టెన్త్ పరీక్షల్లో కీలక మార్పులు..




- ఇంటర్నల్ మార్కులు రద్దు
- 100 మార్కులతో ఫైనల్ పేపర్
- ఈ విద్యా సంవత్సరం నుంచి అమల్లోకి

**అక్షరవిజేత, హైదరాబాద్ :**

తెలంగాణలో 10వ తరగతి పరీక్షల్లో కీలక మార్పులు చేస్తూ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఇంటర్నల్ మార్కులను పూర్తిగా తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఇక నుంచి 100 మార్కులకు పరీక్ష నిర్వహించనున్నారు. ఈ నిర్ణయం ఈ విద్యా సంవత్సరం నుంచే అమల్లోకి రానుంది. కాగా, ఇప్పటివరకు ఇంటర్నల్‌కు 20 మార్కులు కేటాయించగా.. 80 మార్కులతో పదోతరగతి ఫైనల్ పరీక్షలను నిర్వహిచేవారు. అయితే ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఫైనల్ పరీక్షలు 100 మార్కులకు జరగనున్నాయి.

# స్వరూపానంద రాజకీయ వైరాగ్యం...



**అక్షరవిజేత, హైదరాబాద్ :**

పొలిటికల్ స్వామీజీగా పేరు గడించిన స్వరూపానంద రాజకీయ వైరాగ్యం ప్రదర్శిస్తున్నారు. తెలంగాణలో కేసీఆర్, ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు వారికి రాజగురువుగా ఆయన ఒక వెలుగు వెలిగారు.. రాజకీయంగా జగన్‌కు డైరెక్ట్‌గా మద్దతు పలికి వివాదాల్లో నిలిచారు. ఆయన స్థాపించిన శారదా పీఠానికి జగన్ విచ్చలవిడిగా భూములు కేటాయించారు. ఏపీలో ప్రభుత్వం మారాక


-మిగతా 2లో



### ప్రియాంక గాంధీ అను నేను..

- లోక్‌సభలో ఎంపీగా ప్రమాణ స్వీకారం
- ప్రమాణం చేయించిన స్పీకర్ ఓం బిర్లా
- చేతిలో రాజ్యాంగం పుస్తకంతో ప్రమాణం
- పార్లమెంట్‌లో కనిపించనున్న సోనియా, రాహుల్?, ప్రియాంక

వివరాలు 2లో..



# అదిలాబాద్ అడవుల్లో వైల్డ్ డాగ్స్...

**అక్షరవిజేత, అదిలాబాద్ :**

తెలంగాణ అడవులకు, వన్యప్రాణులకు నిలయం. రాష్ట్రంలోని అడవుల్లో వేల రకాల జంతువులు, పక్షులు, క్రిమి కీటకాలు ఉన్నాయి. అదుపైన చేపలు కూడా ఇక్కడి నదలు చెరువులు, రిజర్వాయర్లలో ఉన్నాయి. తెలంగాణ అడవులు జీవ వైవిధ్యానికి నిలయాలు. ఇక్కడి అడవుల్లో వందల రక్షాల జంతువులు, పక్షులు,

-మిగతా 2లో

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



# డబుల్ డెక్కర్ మెట్రో ట్రైన్స్ రెడీ

సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతుండగా, మెట్రో పరుగులు ఇక నగరవాసులకు మరింత చేరువ కానున్నాయి.హైదరాబాద్ లో మెట్రో రైలు ప్రయాణాన్ని ఇప్పుడసలు ఊహించలేము. పెరిగిన నగర రద్దీ కారణం కాగా, యమ ఫాస్ట్ రవాణా వ్యవస్థలో మెట్రో కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో రెండో దశ మెట్రో ప్రాజెక్ట్ పనులను కూడా మరింత వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే మూడు కారిడార్ల ద్వారా నగరవాసులకు మెట్రో సేవలు అందుతుండగా, మరో 5 కారిడార్లు రానున్నాయని చెప్పవచ్చు.5 కారిడార్ల నిర్మాణానికి 116.4 కిలోమీటర్లు మెట్రో రవాణా సాగుతుండగా, అండర్ గ్రౌండ్ మార్గం కూడా ఇందులో భాగం కానుంది. మియాపూర్ నుండి పటాన్ చెరువు వరకు డబుల్ డెక్కర్, నాగోలు నుండి ఎయిర్ పోర్ట్ వరకు 24 స్టేషన్లు నిర్మించాలని మెట్రో భావిస్తోంది. అయితే ఇక్కడే అండర్ గ్రౌండ్ మార్గం ద్వారా మెట్రో రవాణా సౌకర్యం కల్పించి, నాలుగు స్టేషన్లను తగ్గించాలని కూడా ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే మెట్రో రెండోదశమిస్తారనిపై సీఎం రేవంత్ రెడ్డితో మెట్రో రైలు ఎండీ చర్చలు జరపగా, త్వరలోనే కార్యాచరణకు అన్ని సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. జనవరి మొదటి వారంలో ఎంజీబీఎస్ నుండి చాంద్రాయణగుట్ట వరకు రెండో దశ పనులు ప్రారంభం కానుండగా, ప్రతి కిలోమీటర్ కి మెట్రో మార్గం నిర్మాణానికి రూ.318 కోట్లు ఖర్చు అవుతుందని ఎండీ ఎన్.వీ.ఎస్ రెడ్డి తెలుపుతున్నారు. మొత్తం మీద హైదరాబాద్ నగర వాసుల మెట్రో కల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పూర్తిస్థాయిలో విస్తరించనుందని చెప్పవచ్చు.

# అదిలాబాద్ అడవుల్లో వైల్డ్ డాగ్స్...

సరీశృపాలు, క్రిమి కీటకాలు ఉన్నాయి. పర్యావరణ ప్రేమికులు, జంతు ప్రేమికులు ఏటా తెలంగాణలోని అడవుల్లో పర్యటించి అరుదైన కొత్త కొత్త జంతువులు, పక్షులు, సీతాకోక చిలకలు, క్రిమి కీటకాలను గుర్తిస్తున్నారు. ఇక తెలంగాణలోని అనేక ప్రాంతాలకు దేశంలోని వివిధ ప్రాంతాలతోపాటు విదేశాల నుంచి కూడా పక్షులు వలస వస్తున్నట్లు గుర్తిస్తున్నారు. సీజన్‌లో ఇక్కడే ఉండి సీజన్ ముగియగానే వెళ్లిపోతున్నాయి. అయితే తాజాగా తెలంగాణ లోని అడవుల్లో అరుదైన, అంతరించిపోయాయనుకున్న ఇండియన్ వైల్డ్ డాగ్స్ కనిపించాయి. వాటి కదలికల దృశ్యాలు అటవీ శాఖ ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఇండియన్ వైల్డ్ డాగ్స్( అడవి కుక్కలు) తెలంగాణలో కనిపించాయి. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ అడవుల్లో అరుదైన ఇండియన్ వైల్డ్ డాగ్స సంచారం కెమెరాలకు చిక్కింది. ఓ నీటి క ఉంట వద్ద నీళ్ల కోసం వచ్చిన ఇండియన్ వైల్ డాగ్స్ దృశ్యాలు వైరల్‌గా మారాయి. కమ్మర్గాం%-%మురళిగూడ మధ్య అటవీ ప్రాతంలోని చెరువు వద్ద మూడు ఇండియన్ వైల్డ్ డాగ్స కనిపించాయి. పెంచికల్ పేట్ రేంజ్ పరిధిలో సుమారు ఐదు నుంచి పది వరకు ఏసియన్ వైల్డ్ డాగ్స్ ఉన్నాయని అటవీశాఖ అధికారులు తెలిపారు. అంతరిపోతున్న జీవజాతుల్లో ఒకటైన వైల్డ్ డాగ్స్‌కు ఎవరైనా హాని తలపెడితే కఠిన చర్యలు తీసుకుంటామని అటవీశాఖ అధికారులు హెచ్చరించారు. తెలంగాణలోని కృష్ణతీరం నల్లమల్ల, గోదావరి తీరంలోని ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లోని అడవులు పెద్దపులులు, అరుదైన వన్యప్రాణులకు ఆవాసంగా మారాయి. జీవ వైవిధ్యానికి నిలయంగా నిలుస్తున్నాయి. ఈ క్రమంలో అరుదైన ఇండియన్ వైల్డ్ డాగ్స్‌దేశంలో పెంచ్ నేషనల్ పార్క్, సత్పురా నేషనల పార్క్, సెంట్రల్ ఇండియాలోని తడోబా నేషనల్ పార్క్, దక్షిణ కర్ణాటకలోని బందీపూర్, నాగర్హోల్ నేషనల్ పార్కుల్లో కనిపిస్తాయి. మధ్య భారత దేశం, పశ్చిమ, తూర్పు హిమాలయాలలో అరుణాచల్‌ప్రదేశ్, అసోం, మేఘాలయ, బెంగాల్‌లోని అడవుల్లో కూడా వీటిని చూడవచ్చు.

# ప్రియాంక గాంధీ అను నేను..

**అక్షరవిజేత,న్యూఢిల్లీ:**

వయానాడ్ నుంచి ఎంపీగా గెలిచిన ప్రియాంక గాంధీ లోక్‌సభలో గురువారం ప్రమాణస్వీకారం చేశారు. స్పీకర్ ఓం బిర్లా ఆమెతో ప్రమాణస్వీకారం చేయించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రియాంక భారీ విజయం సాధించారు. తన సమీప అభ్యర్థిపై ఏకంగా 4,10,931 ఓట్ల మెజార్టీతో గెలిచారు. ఈ ఏడాది జరిగిన లోక్?సభ ఎన్నికల్లో రాహుల్‌గాంధీ 3.64 లక్షల ఓట్ల మెజార్టీతో గెలవగా.. ఆయన రికార్డును ప్రియాంక బ్రేక్ చేశారు. వయనాడ్ నుంచి మొదటిసారి లోక్?సభ స్థానం నుంచి పోటీ చేసిన ప్రియాంక భారీ మెజార్టీతో గెలవడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు.

**మీ ప్రోత్సాహం మరువలేనిది..**

ఈ సందర్భంగా ప్రియాంక తన గెలుపుపై ఎక్స్ వేదికగా స్పందించారు. ప్రజలు తనపై చూపించిన విశ్వాసంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ విజయాన్ని ప్రజల విజయంగా అభివర్ణించారు. పార్లమెంటులో మీ తరఫున తన గళాన్ని విప్పుతానని పేర్కొన్నారు. తన ప్రచారం కోసం పనిచేసిన యూడీఎఫ్‌లోని సహచరులు, కేరళలోని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలిపారు. తల్లి సోనియా గాంధీ, భర్త రాబర్ట్ వద్రా ఇచ్చిన సపోర్ట్ మర్చిపోలేనిదని కొనియాడారు.

**ఆ ముగ్గురూ పార్లమెంట్?లోనే..**

ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్, రాయ్‌బరేలీ నుంచి రాహుల్ గాంధీ విజయం సాధించారు. ఆ తర్వాత ఆయన వయనాడ్ స్థానాన్ని వదులుకోవడంతో అక్కడ ఉప ఎన్నికల అనివార్యమైంది. ఆ స్థానం నుంచి ప్రియాంక మొదటిసారిగా ఎంపీగా పోటీ విజయం సాధించారు. మరోవైపు ఈ ఎన్నికల్లో రాయ్‌బరేలీ నుంచి పోటీ చేయకూడదని నిర్ణయించుకున్న సోనియా గాంధీ ఆ తర్వాత రాజ్యసభకు ఎన్నికయ్యారు. దీంతో ఇప్పుడు సోనియా గాంధీతో పాటు.. కొడుకు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పార్లమెంటులో కనిపించనున్నారు.

# రైతులకు పంగనామాలు పెట్టినందుకా విజయోత్సవాలు

విజయోత్సవాలు దేనికి చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెండ్ కేటీఆర్ ప్రశ్నించారు. సిగ్గు లేదా జీడిగింజా అంటే.. నల్లగున్న నాకేం సిగ్గు అన్నదంట అనేచందంగా కాంగ్రెస్ సర్కార్ తీరు ఉందని ఫైరయ్యారు. రైతు భరోసాకు ఎగనామం పెట్టి, రుణమాఫీ పేరుతో పంగనామాలు పెట్టారని, పంటల కొనుగోళ్లకు శఠగోపం పెట్టి, ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఎగ్గొట్టిందని ఆరోపించారు. దిలావర్‌పూర్‌లో దమనకాండ సృష్టించి, రామన్నపేటను రావణకాష్టం చేసి లగచర్ల రైతులను జైలుపాలు చేసి అల్లుడి కళ్లలో ఆనందం చూసినందుకా అని నిలదీశారు. అబద్దానికి అంగీ, లాగు తొడిగితే అది కాంగ్రెస్ సర్కార్ అంటూ ఎక్స్ వేదికగా విమర్శించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**అక్షరవిజేత,చొప్పదండి:**



చొప్పదండి మండలంలోని భూపాలపట్నం, వెదురుగట్ట గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 33 మందికి దాదాపు 10 లక్షల రూపాయల విలువ చేసే చెక్కులను శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు లబ్దిదారులకు ఆయా గ్రామాల్లో అందచేశారు. ఈ సందర్భంగా వారు కష్టకాలంలో తోడుగా వారికి డబ్బులు రావడానికి సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, కౌన్సిలర్ కొట్టె అశోక్, నాయకులు ముద్దం తిరుపతి, మునిగాల సుధాకర్ గౌడ్, మునిగాల చందు, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, చిలుక సంజీవ్, మారం శ్రీనివాస్ యాదవ్, తోడేటి డేవిడ్, కొత్తూరు శంకరయ్య, అడ్డగుంట శంకరయ్య, విద్యాసాగర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# సెకి ఒప్పందంలో అవినీతి ప్రశ్నే లేదు

**ఇవ్వగలిగాం. ఉచిత కరెంట్ కోసం రూ.9 వేల కోట్లు ఖర్చు చేశాం.**

ఆ టైంలో యూనిట్‌ను 2.40 నుంచి 2.50 రూ. చొప్పున సప్లై సేందుకు 24 బిడ్లు వచ్చాయి. కానీ, చంద్రగ్రహణం ఆ ప్రక్రియకు అడ్డం పడింది. కోర్టుల ద్వారా అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీనికోసం మేం వివిధ కోర్టుల్లో పోరాడాల్సి వచ్చింది. అలాంటి టైంలో.. 2021 సెప్టెంబర్ 15వ తేదీన కేంద్ర ప్రభుత్వం (సెకి) నుంచి తియ్యటి కబురుతో ఓ లేఖ వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ చర్యలను పొగుడుతూ.. రైతుల పట్ల ప్రదర్శిస్తున్న ప్రత్యేక శ్రద్ధను సెకీ అభినందించింది. యూనిట్‌కు రూ.2.49కే.. మొత్తంగా 9 వేల మెగా వాట్ల పవర్‌ను అందుబాటులోకి ఇస్తాం అంటూ పేర్కొంది. ఇందులో 2024 సెప్టెంబర్‌లో 3 వేల మెగా వాట్ల విద్యుత్ అందుబాటులోకి వస్తుందని చెప్పింది. ఇది ఏపీ చరిత్రలోనే అతితక్కువ ధరకు అందించిన పవర్ ఆఫర్ ఇది.కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రశంసిస్తూ.. ఆ సంకల్పానికి తోడుగా ఉంటామని లేఖ రాసింది. మేమే పవర్ సప్లై చేస్తామని చెప్పింది. ఇక్కడ మూడో పార్టీ ఎక్కడుంది?. రెండోది.. రూ.2.49కి అందుబాటులోకి ఇస్తాం అంటూ పేర్కొంది. ఇది ఏపీ చరిత్రలోనే అతితక్కువ ధరకు అందించే ఒప్పందం. ఐఎస్‌టీఎస్ (ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ ఛార్జీలు) ఛార్జీలు లేకుండా(యూనిట్‌కు రూ.1.98పైసా చొప్పున).. స్పెషల్ ఇంటెన్సివ్ ఇస్తానంది. ఇక్కడ.. యూనిట్ రూ.2.61 మనకు కలిసి వస్తుంది. ఏడాది 4,400 కోట్లు కలిసి వస్తాయి. ఒప్పందం ప్రకారం పాతికేళ్లకు.. లక్షల కోట్లు కలిసి వచ్చేవి.ఏపీ చరిత్రలోనే అత్యంత చవకైన విద్యుత్ కొనుగోలు ఒప్పందం ఇది. లక్షల కోట్లు ఆదాయం ఆదా కావడం సంపద సృష్టి కాదా?. ఇది చరిత్రలో నిలిచిపోయే ఒప్పందం. ఇలాంటి ఒప్పందానికి స్పందించకున్నా.. చంద్రబాబు, ఆయన అనుకూల మీడియా ఊరుకునేవా?. నన్ను ఏమనేవారు.చంద్రబాబు హయాంలో చేసుకున్న విండ్, సోలార్ పవర్ ఒప్పందాలతో ఏపీకి అదనపు భారం పడింది. చంద్రబాబు పీపీఏల వల్ల రూ.2 వేల కోట్ల భారం పడింది. అదనంగా రూ.3.41రూ. కట్టాల్సి వచ్చింది. రూ.5.90 తక్కువా? రూ.2.49 తక్కువా?. అంత దిక్కుమాలిన రేట్లకు ఒప్పందాలు చేసిన చంద్రబాబు మంచోడా?. ఇంత తక్కువ ధరకు ఆఫర్‌కు స్పందించి.. రాష్ట్రానికి మంచి జరిగే ఒప్పందం చేసుకున్న నేను మంచివాడినా?.జగన్ ఆలోచనలతో.. 25 ఏళ్లకు లక్షల కోట్ల ఆదాయం కలిసొస్తే.. చంద్రబాబు ఒప్పందాలతో అదే పాతికేళ్లకు 87 వేల కోట్ల సంపద ఆవిరి అయ్యేది. సంపదను ఆవిరి చేసిన చంద్రబాబు మంచోడా?. భవిష్యత్తు కోసం ఆలోచించిన నేను మంచోడినా?. చంద్రబాబు తెలిసి చేస్తోంది ధర్మమేనా?.

కేంద్రం ప్రతిపాదన టైంలోనే.. కేబినెట్ సమావేశం జరిగింది. సెకి ప్రతిపాదనపై.. మంచి చెడులు చెప్పాలని ఇంధన శాఖను ఆదేశించాం. సుమారు 40 రోజులు అధ్యయనం జరిగింది. కేబినెట్ సుదీర్ఘంగా చర్చించి జరిపిన ఒప్పందం ఇది. 2021 నవంబర్ 11న ఏపీఈఆర్సీ అనుమతించింది. ఏపీ గవర్నమెంట్(ఏడిస్కంలు), సెకి మధ్య జరిగిన ఒప్పందమే ఇది. 2021 డిసెంబర్ 1వ తేదీన జరిగిన ఈ పవర్ సేల్ అగ్రిమెంట్‌లో మూడో పార్టీనే లేదు. చారిత్రక ఘట్టం జరిగితే.. దుష్ప్రచారం చేస్తున్నారు అని జగన్ స్పష్టం చేశారాయన.

# రేవంత్ పై పార్లమెంట్‌లో ప్రివిలేజ్ మోషన్ నోటీస్ ఇస్తాం

**ఒక్క గుంట ఆక్రమించలేదు..**

రంగనాయక్ సాగర్ దగ్గర హరీశ్‌రావు ఇరిగేషన్ భూములు ఆక్రమించాడంటూ ముఖ్యమంత్రి నిరాధార ఆరోపణలు చేశారని హరీశ్ రావు ధ్వజమెత్తారు. తాను నిబంధనలకు లోబడి ధరణి ద్వారా భూమిని కొనుగోలు చేశానని, ఒక్క గుంట కూడా ఆక్రమించలేదని స్పష్టం చేశారు. తనపై ఆరోపణలు చేసిన ముఖ్యమంత్రికి వాటిని నిరూపించాల్సిన బాధ్యత ఉందని, ఆయన ఎప్పుడు వస్తారో చెబితే తాను ఆ భూమి వద్దకు వస్తానని రేవంత్ రెడ్డికి సవాలు విసిరారు. ప్రాజెక్టుల కోసం సేకరించిన భూమిని బదలాయించుకుని హరీశ్‌రావు రంగనాయక సాగర్‌లో ఫామ్‌హౌస్ నిర్మించారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. సీఎం ఆరోపణలపై హరీస్‌రావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

ఒక్క గుంట భూమి ఆక్రమించినట్టు తన చరిత్రలోనే లేదని, ఆక్రమణల చరిత్ర ముఖ్యమంత్రికే ఉందంటూ ధ్వజమెత్తారు. ఆక్రమణలలో మునిగితేలే రేవంత్ రెడ్డికి అందరూ దొంగల్లానే కనిపిస్తారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల ను అమలు చేయలేక ప్రతిపక్షంపై నిందలు వేస్తూ రేవంత్ కాలం గడుపుతున్నారని ఆరోపించారు. 11 నెలల కాలంలో సీఎం, ఆయన మంత్రులు చేసిందేమీ లేదని విమర్శించారు. లోపాలను ఎత్తిచూపుతున్న కేటీఆర్‌పై కేసులు పెట్టే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

**పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించిన రేవంత్**

మూసీ రివర్ డెవలప్మెంట్ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం వాస్తవాలను దాచిపెడుతోందని మండిపడ్డారు హరీశ్ రావు. కేంద్రాన్ని, పార్లమెంట్‌ను రేవంత్ ప్రభుత్వం తప్పుదోవ పట్టించిందని అన్నారు. 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేస్తున్నామని పార్లమెంట్‌కు రాష్ట్ర ప్రభుత్వం చెప్పిందని అన్నారు. రేవంత్‌కు సోనియాగాంధీపై ప్రేమ, గౌరవముంటే యూపీఏ ప్రభుత్వం తెచ్చిన 2013భూసేకరణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే మూసీ ప్రాజెక్టు చేపట్టారని ఆరోపించారు. రేవంత్‌పై పార్లమెంట్‌లో ప్రివిలేజ్ మోషన్‌కు మూవ్ చేస్తామని అన్నారు.

**మూసీపై బహిరంగ చర్చకు సిద్ధం ..**

మూసీపై సీఎంతో బహిరంగ చర్చకు సిద్ధమని, ఎక్కడకు రావాలో చెప్పాలని రేవంత్‌కు సవాల్ విసిరారు హరీశ్ రావు. మూసీపై అఖిలపక్షానికి సిద్ధంగా ఉన్నామని చెప్పిన ముఖ్యమంత్రి తోక ముడిచారని ఎద్దేవా చేశారు. మూసీపై ప్రభుత్వాన్ని బాధితుల పక్షాన శాసనసభలో నిలదీస్తామన్నారు. 2014 భూసేకరణ చట్టం ప్రకారం మల్లన్నసాగర్, కొండపోచమ్మ నిర్వాసితులకు పరిహారం చెల్లించామని గుర్తుచేశారు.

# స్వరూపానంద ...రాజకీయ వైరాగ్యం...

కోట్లు విలువ చేసే ఆ భూకేటాయింపులను రద్దు చేసింది. మరి ఆ వైరాగ్యంతోనో ఏమో స్వరూపానంద ఇక హిమాలయాలకు పోయి తపస్సు చేసుకుంటానంటూ అసలైన వైరాగ్యం ప్రదర్శిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తనకు కల్పిస్తున్న ఎక్స్ క్యాటగిరీ 1o1 భద్రతను వెనక్కి తీసుకోవాలని విశాఖ శారదాపీఠం వ్యవస్థాపకుడు స్వరూపానందేంద్ర స్వామి కోరారు. ఆ మేరకు గన్ మ్యాన్లను వెనక్కి తీసుకోవాల్సిందిగా ఏపీ డీజీపీ, విశాఖ పోలీస్ కమిషనర్‌కు శారదాపీఠం తరపున లేఖ అందజేశారు. 2019 నుంచి 2024 వరకూ తన భద్రతా, శ్రేయస్సు కోసం ప్రస్తుత, మునుపటి ప్రభుత్వాలు పోలీసు రక్షణ అందించాయని స్వామీజీ లేఖలో పేర్కొన్నారు.2019 నుంచి శారదాపీఠానికి మద్దతు ఇచ్చినందుకు ప్రభుత్వాలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇకపై హిమాలయాలకు పోయి రిషికేశ్‌లో తపస్సులోనే ఎక్కువ సమయం కేటాయించాలని భావిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. స్వరూపానంద గతంలో జగన్‌కి మద్దతుగా ఉంటూ ఆయనకు రాజగురువుగా వ్యవహరించారు. హిందూ ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు జగన్ 2019 ఎన్నికలకు ముందు స్వరూపానంద సహాయం తీసుకున్నారన్న ప్రచారం ఉంది. ఆయన సలహా మేరకే జగన్ ఆలయ యాత్రలు కూడా చేశారంటారు.స్వరూపానంద అటు తెలంగాణలో కేసీఆర్‌కి, ఇటు ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌కు బలమైన మద్దతుదారుగా ఉండేవారు. ఆ ఇద్దరికీ ఆయన దైవసమానుడు. 2019 తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల్లో స్వరూపానంద పేరు మారుమోగిపోయింది. తెలంగాణ ముఖ్యమంత్రిగా రెండోసారి బాధ్యతలను స్వీకరించిన తరువాత కేసీఆర్ ప్రత్యేక విమానంలో వచ్చి మరీ స్వరూపానంద ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. జగన్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముహూర్త బలాన్ని నిర్ణయించింది స్వరూపానందే. జగన్ మంత్రివర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికీ ఆయనే ముహూర్తాన్ని ఖాయం చేశారు.తెలంగాణ సీఎం కేసీఆర్, ఏపీ సీఎం జగన్ ల వరుస భేటీలు, పాదభివందనాలు చేయడం ఆయనను రాష్ట్రంలో సెలెబ్రెటీగా మార్చాయి. ఆ ఇద్దరు ముఖ్యమంత్రులను చూసిన తరువాత రెండు రాష్ట్రాల నుంచి పలువురు ప్రముఖులు ఆయనను సందర్శించడానికి వెళ్లేవారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్ దైవ సన్నిధానంలో లేదా విశాఖపట్నంలోని చినముషిరివాడలోని శారదా పీఠంలో నివసించేవారు. అప్పట్లో స్వరూపానంత పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రంలోని 23 ప్రధాన దేవాలయాలకు సంబంధించిన అర్చకులు ఆయన ముందు క్యూ కట్టాలని ప్రభుత్వం ఆదేశాలివ్వడం వివాదాస్పదమైంది. చివరికి హైకోర్టు జోక్యంతో ఆ ఉత్తర్వువులు ఉపసంహరించుకున్నారు.జగన్ శారదాపీఠానికి కోట్లు విలువ చేసే స్థలాలను నామమాత్రపు ధరలకే శారదాపీఠానికి దారాదత్తం చేశారు. ఇప్పుడా కేటాయింపులను కూటమి ప్రభుత్వం రద్దు చేస్తుంది. భీమునిపట్నం మండలం కొత్తవలసలో గత వైసీపీ ప్రభుత్వం జరిపిన భూ కేటాయింపులను రద్దు చేస్తూ గత నెలలో ఏపీ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.విశాఖపట్నం-భీమునిపట్నం బీచ్ రోడ్డులో కొత్తవలస వద్ద సుమారు రూ.225 కోట్ల విలువైన 15 ఎకరాల భూమిని శారదా పీఠానికి కేవలం రూ.15 లక్షలకు జగన్ ప్రభుత్వం కట్టబెట్టింది. ఎకరం 15 కోట్లు విలువ చేసే ఆ భూముల్ని ఎకరం లక్షలకే కట్టబెట్టి జగన్ తన భక్తి చాటుకున్నారు. అక్కడ ఎకరా రిజిస్ట్రేషన్ విలువే రూ.2 కోట్లు వరకూ ఉందని జిల్లా యంత్రాంగం చెప్పినా అప్పటి ప్రభుత్వం చెవికెక్కించుకోలేదంట. అంతేగాకుండా పీఠానికి కొండపై కేటాయించిన భూమికి వీఎంఆర్‌డీఏ రెండు కోట్ల రూపాయలతో రహదారి నిర్మాణం చేపట్టడం వివాదాస్పదమైంది.ఆధ్యాత్మిక కార్యక్రమాలు విస్తరించడంతోపాటు వేద పాఠశాల నిర్వహణ ఏర్పాటు చేస్తామని చెప్పి భూమి తీసుకున్న పీఠం.. దానిని వాణిజ్య అవసరాలకు వినియోగించుకుంటామని అప్పటి పాలకులకు కోరగా వెంటనే గ్రీన్ సిగ్నల్ వచ్చేసింది. అక్కడ ఎనిమిది అంతస్థులతో బోర్డింగ్ హౌస్ పేరుతో హోటల్ నిర్మాణానికి గుట్టుచప్పుడు కాకుండా జీవో ఇచ్చేసింది. శారదా పీఠం పేరున కాకుండా ఉత్తరాధికారి పేరిట భూమిని బదలాయించిన విషయం వెలుగులోకి వచ్చింది. ఈ వ్యవహారంపై జిల్లా యంత్రాంగం నుంచి ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇటీవల నివేదిక తెప్పించుకుంది. దానిని పరిశీలించిన అనంతరం చివరకు భూ కేటాయింపు రద్దు చేయాలని నిర్ణయం తీసుకుంది.తిరుమలలో కూడా శారదాపీఠం భవనాల నిర్మాణానికి అనుమతులను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. తిరుమల గోగర్భం డ్యామ్ ప్రాంతంలో 5,000 చదరపు అడుగుల స్థలాన్ని శారదాపీఠం 30 ఏళ్లకు లీజుకు తీసుకుంది. తిరుమలకు వచ్చే భక్తులకు వసతి, భోజన సేవలందించేందుకు 2005 ఫిబ్రవరిలో 30 సంవత్సరాల పాటు స్థలం లీజుకు ఇవ్వడానికి టీటీడీ ధర్మకర్తల మండలి నిర్ణయించినట్లు టీటీడీ పేర్కొంది. ఆ తర్వాత ఆ స్థలంలో ఐదు అంతస్థుల భవనాన్ని నిర్మించేందుకు 2007లో శారదాపీఠం అనుమతి పొందినప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో అప్పుడు పనులు ఆగిపోయాయి. ఆ తర్వాత మళ్లీ జగన్ సీఎం అయిన తర్వాత ఈ నిర్మాణాల పనులు ప్రారంభమయ్యాయి. అయితే, శారదాపీఠం నిబంధనలను అతిక్రమిస్తూ నిర్మాణాలు చేపడుతుండటంతో, వాటికి ఇచ్చిన అనుమతులను రద్దు చేస్తూ రాష్ట్ర దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని టీటీడీ ఈవోను ఆదేశించార2019 జూన్‌లో పీఠాధిపతి బాధ్యతల నుంచి తప్పుకుని ఆయన శిష్యుల్లో ఒకరైన స్వాత్మనందేంద్ర సరస్వతికి అప్పగించారు. ఇప్పుడు పీఠానికి ఉత్తరాధికారిగా స్వాత్మనందేంద్ర సరస్వతే వ్యవహరిస్తున్నారు. స్వరూపానంద హిమాలయాలకు పోయి తపస్సు చేసుకుంటానంటున్నారు. మొత్తమ్మీద ప్రభుత్వం మారాక వరుస షాక్‌లు తగులుతుండటంతో ప్రైవేటు పీఠం పెట్టుకున్న స్వరూపానందకు అసలుసిసలు వైరాగ్యం వచ్చిందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

# అన్యాయాలను రూపుమాపడానికి నిరంతర కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే

**- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

**అక్షరవిజేత,మానకొండూర్:**



సమాజంలో కులపరమైన విభక్షను రూపుమాపడానికి నిరంతర కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆయనకు నివాళు లర్పించారు సమాజంలోని రుగ్మతల వల్ల అన్నిరకాలుగా అణచివేత గురైన బడుగు బలహీనవర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడు జ్యోతీరావు పూలే అని కొనియాడారు పూలే వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళులర్పిస్తూ గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు.కుల వివక్షకు వ్యతిరేకంగా పేద అణగారిన అంటరాని ప్రజల హక్కుల కోసం జ్యోతీరావు పూలే తెగించి పోరాడారని ఎమ్మెల్యే పేర్కొన్నారు అంటరానితనం కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు చేసిన కృషి ఎంతో ఉదాత్త మైనదని ఆయన పేర్కొన్నారు సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన భూమిక పోషించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు దురాచారాలను రూపుమాపటానికి అహర్నిశలు కృషి చేశారని ఎవరు ఎన్ని రకాలుగా వేధించినా లెక్క చేయక పీడిత ప్రజల కోసం సత్యశోధక్ సమాజ్ ను స్థాపించారని అంతేకాకుండా ప్రజలను జాగృతపర్చేందుకు దీన బంధు పత్రికను వెలువరించారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి గుర్తు చేశారు సామాజిక రుగ్మతలను పోరుకు చదువే మార్గమని భావించిన జ్యోతీరావు పూలే విద్యావ్యాప్తికి ముఖ్యంగా బహుజనలకు విద్యనందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని ఆయన కొనియాడారు ఆ మహనీయుని ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కవ్వంపల్లి పేర్కొన్నారు.

## బీసీ రెసిడెన్షియల్ స్కూల్లో ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్



అక్షర విజేత సిద్దిపేట

సిద్దిపేట కెసిఆర్ నగర్ లోని బీసీ రెసిడెన్సియల్ స్కూల్ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మికంగా సందర్శించారు. జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరితో కలిసి వసతి గృహంలోని వంటశాలలను, పాఠశాల పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.



## సిద్దిపేట వైజ్ఞానిక ప్రదర్శన లో పాల్గొన్న మంత్రి




అక్షర విజేత సిద్దిపేట

సిద్దిపేట జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట బాలికల ఉన్నత పాఠశాల డాక్టర్ అబ్దుల్ కలాం ఆజాద్ ప్రాంగణంలో జిల్లా స్థాయి ఇన్ స్పైర్, వైజ్ఞానిక ప్రదర్శన - 2024 52వ బాలల వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. సైన్స్ ఫెయిర్లో వివిధ స్టాల్ లను సందర్శించి విద్యార్థులను అభినందించారు.

## మహాత్మ జ్యోతి బాపూలేకి నివాళులర్పించిన బిఎస్పి నాయకులు



అక్షర విజేత సిద్దిపేట

బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో పుల్లూరు ఉమేశ్ అధ్యక్షతన మహాత్మ జ్యోతిరావు పూలే 134 వర్ధంతి సందర్భంగా సిద్దిపేట పట్టణంలోని జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగంపల్లి యాదగిరి హాజరై మాట్లాడుతూ సంఘసంస్కర్త, సత్యశోధకును ఏర్పాటు చేసి మహిళలకు విద్యను అందించిన భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయుడు అని తెలిపారు.కుల వివక్షత, అంటరానితనం, బ్రాహ్మణిజం పైన పోరాడి మహిళలకు మొట్టమొదటిసారిగా విద్యనందించిన ఘనత వారికే దక్కుతుందని ఆయన తెలిపారు.1948లో సత్యశోధకు నూ ఏర్పాటు చేసి భర్తలు చనిపోయిన మహిళలను, చేరదీసి వారికి విద్యను అందించి ఎంతోమందికి ఆదర్శప్రాయుడని ఈ సందర్భంగా యాదగిరి తెలిపాడు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్ల మల్లేష్ ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇనగందుల శంకర్, ఇలా ఈసీ మెంబర్ గజ్జల తిరుపతి, సిద్దిపేట అసెంబ్లీ ఇంచార్జ్ పంగబాబు, సిద్దిపేట అసెంబ్లీ ఉపాధ్యక్షుడు మరియు స్థానిక బిఎస్పి నాయకులు పాల్గొన్నారు.

# గౌలిదొడ్డిలో సందీప్ బిల్డర్ హవా ?




అక్షర విజేత రాజేంద్రనగర్

గండిపేట మండల్ నార్సింగి మున్సిపల్ పరిధి గౌలిదొడ్డి గ్రామంలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు.111 జీవోకు తూట్లు పొడుస్తూ భారీ భవన నిర్మాణాలకు తెర లేపాడు సందీప్ అనే బిల్డర్.ఒక సామాన్య వ్యక్తిగా గౌలిదొడ్డిలో ప్రవేశించి బిల్డింగ్ కాంట్రాక్ట్ పనులను చేపడుతూ కోట్లకు పడగలెత్తాడు.గౌలిదొడ్డిలో ఎవరైనా భవన నిర్మాణం చేపట్టాలంటే ముందుగా సందీప్ తలుపు తట్టాల్సిందే. ఆయా కనుసన్నల్లోనే అక్రమ భవనాలు వెలుస్తున్నాయి.స్థలం యజమానులతో సందీప్ మొదట ఒక బేరానికి వస్తాడు.అది కుదిరితే సరే,లేదంటే భవన నిర్మాణం పనులను వేరే బిల్డర్ లకు ఇవ్వకుండా విశ్వ ప్రయత్నాలు చేస్తాడు. ఆయనకు భవన నిర్మాణం కాంట్రాక్ట్ పనులను ఇవ్వకుంటే అంతే సంగతులు,ఇస్తే సరే.బేరం కుదిరిందనుకోండి, అధికారులను స్థానిక ప్రజా ప్రతినిధులను అటువైపు రానివ్వకుండా తానే అందర్నీ మేనేజ్ చేస్తా అని ఒప్పందం కుదుర్చుకుని బిల్డింగ్ యజమానుల దగ్గర ప్రతి ఒక్కరి పేరు చెప్పి డబ్బులు వసూలు చేస్తూ అందినకాడికి దండుకుంటూ తన ఖజానా నింపుకుంటున్నాడని స్థానికంగా బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి.అంత

### అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోస్తున్న సందీప్ బిల్డర్

ఇచ్చుకోలేమని కొద్దో గొప్పో ఇచ్చుకుంటామని ప్రాదేయా పడి తనకే కాంట్రాక్ట్ పనులను అప్పగిస్తారు.. ఇలా చెప్పుకుంటూ పోతే ఒకటి కాదు రెండు కాదు బిల్డింగ్ మొదలుపెడితే సెల్లార్ నుండి ఏడవ అంతస్తు వరకు నిర్మాణాలు చేపడతాడు..ఇది పక్కన పెడితే అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడంలో అధికారులు విఫలం చెందుతున్నారని ఏదైనా పత్రికల్లో కానీ టివి ఛానెల్లో కానీ ప్రసారం అయితే నార్సింగి మున్సిపల్ అధికారులు మంది మర్భాలంతో గౌలిదొడ్డి చేరుకుని అక్రమ భవనాలను కూల్చివేస్తారు.అప్పుడు సందీప్ సిన్ లో కనిపించడు. యజమానులు తమ సమస్యలను వివరిద్దామని ఫోన్ చేస్తే అందుబాటులోకి రాకుండా ఉంటున్నాడని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అక్రమ భవనాలను నిర్మించకుండా సందీప్ బిల్డర్ కు అడ్డుకట్ట వేయాలంటున్నారు అక్కడి బాధితులు.

సందీప్ ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని సదరు బిల్డింగ్ యజమానులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



### పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్



అక్షర విజేత వర్ధన్నపేట

వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ఈరోజు వర్ధన్నపేట మండలంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, మరియు వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, యువజన కాంగ్రెస్ మండల నాయకులు కుల్ల యాకాంతం, ఆధ్వర్యంలో సీఎం సహాయ నిధి క్రింద సీఎంఆర్ఎఫ్ చెక్కులను మండలంలోని ఇల్లంద, కట్రియాల, చెన్నారం, నల్లబెల్లి, రాందాన్ తండా, ల్యాబర్తి, దమ్మన్నపేట, రామవరం, అంబేద్కర్ నగర్, గ్రామాలలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయన్నారు, ఆరోగ్యశ్రీలో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తుందని వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ అన్నారు.

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, అబ్బిడి రాజిరెడ్డి మాట్లాడుతూ:

గత ప్రభుత్వం కంటే వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు చాలా మెరుగైన పాలన అందిస్తూ సీఎం సహాయ నిధికి అప్లై చేసుకున్న కొద్ది కాలంలోనే ఆపద్బాంధవుడు లాగా సీఎం రేవంత్ రెడ్డి ద్వారా అతి త్వరలో చెక్కులు ఇవ్వడం జరుగుతుందని, ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, మరియు యువజన కాంగ్రెస్ మండల నాయకులు కుల్ల యాకాంతం మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సీసీ కెమెరాలు ఏర్పాటు దొంగతనాల నివారణకు తోడ్పాటు



అక్షర విజేత సిద్దిపేట

రూరల్ సిఐ శ్రీను మాట్లాడుతు సిద్దిపేట రూరల్, రాజగోపాలపేట, చిన్నకోడూరు, బెజ్జంకి,పోలీస్ స్టేషన్లో పరిధిలో ఉన్న వివిధ టెంపుల్ అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు, వివిధ ఫంక్షనల్ యజమానులతో సిద్దిపేట రూరల్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో దొంగతనాల నివారణ గురించి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా ఉండడానికి అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.టెంపుల్ మరియు ఫంక్షన్ హాల్ ఏరియాలలో 360 డిగ్రీస్ కవర్ అయ్యే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.టెంపుల్లో ఏర్పాటుచేసిన హుండీలను మూడు నాలుగు రోజులకు ఒకసారి లెక్కించుకొని హుండ ీలలో సాధ్యమైనంతవరకు పెద్ద మొత్తంలో డబ్బులు లేకుండా చూసుకోవాలని సూచించారు. టెంపుల్ లో ఉండే దేవుడు,దేవతామూర్తులకు వార్షికోత్సవలు తదితర పండుగలప్పుడు మాత్రమే బంగారంవస్తువులతో అలంకరించుకోవాలని మిగతా సమయాలలో గిల్టి నగలతో అలంకరించుకోవాలని సూచించారు. ఫంక్షనల్ చుట్టూ పరిసర ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలి పారు.ఫంక్షనాల్లో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా నిర్వాహ కులు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎవరైనా ఫంక్షనల్ వచ్చి ఇబ్బంది పెడితే వెంటనే పోలీసులకు సమా చారం అందించాలని తెలిపారు.టెంపుల్స్ డోర్స్‌కు సాధ్యమైనంతవరకు సెంటర్ లాక్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. గ్రామాలలో ఎవరైనా అనుమానస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. టెంపుల్ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు తరచూ సమీక్ష సమావేశాలు నిర్వహించుకొని సమస్యలు ఏమైనా ఉంటే వెనువెంటనే పరిష్కరించుకోవాలని తెలిపారు.టెంపుల్స్ మరియు ఫంక్షన్ హాల్ చుట్టూ సరైన లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఫంక్షన్ హాళ్లల్లో సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.గ్రామా లలో ఊరు బయట ఉన్న టెంపుల్స్ పై గ్రామస్తులు మరియు కార్యవర్గ సభ్యులు నిఘా పెట్టాలని సూచించారు.టెంపుల్స్ లలో ఫంక్షన్ హాల్లో సరియైన సెక్యూరిటీ మెజర్స్ తీసుకోవాలని సూచించారు. దొంగతనాల నివారణ గురించి పోలీస్ శాఖకు సహకరించాలని తెలిపారు.

ఈ సమావేశంలో సిద్దిపేట రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి, రాజగోపాలపేట ఎస్ఐ ఆసిఫ్,మరియు తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికుల హాజరును పరిశీలించిన కమీషనర్ అశ్రిత్ కుమార్





అక్షర విజేత సిద్దిపేట

కమిషనర్ అశ్రిత్ కుమార్ ఉదయాన్నే 5 గంటలకు పారిశుద్ధ్య కార్మికుల హాజరును పరిశీలించడం జరిగింది. హాజరు పూర్తి అయిన అనంతరం వెంటనే వార్డులలోకి వెళ్లి ప్రతి ఇంటి నుంచి తడి ,పొడి ,హానికరం చెత్తను 100% సేకరించాలని ఆదేశించారు. సిటిజన్ క్లబ్ వద్ద వర్షాకాలంలో మురికి కాలువలో సిల్ట్, చెత్త నిలువ ఉండడం వలన వర్షం నీరు వెనుక ఇబ్బందికరంగా ఉందని జె సి బి సహాయంతో మురికి కాలు పై ఉన్నటువంటి స్లాబ్ ను తొలగించి మురికి కాలువలో ఉన్నటువంటి సిల్టు చేతను వెంటనే తొలగించాలని సానిటరీ ఇన్స్పెక్టర్ సతీష్ ని ఆదేశించారు.

అట్టి పనులను శ్రీనాథ్ ఏ ఈ ఈ,సతీష్ సానిటరీ ఇన్స్పెక్టర్ లతో కలిసి కమిషనర్ పరిశీలించారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి మహిళా క్యాంటీన్ ను మరియు వంటగదిని సాయి రమాదేవి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు కమిషనర్ అశ్రిత్ కుమార్ సిద్దిపేట జిల్లా కోర్టులో ప్రారంభించడం జరిగింది. వారి వెంట సాయి కృష్ణ టీఎంసీ, సీ వో లు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలి



### జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్ శంకర్

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా నిరంతరం కృషి చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్. శంకర్ అన్నారు. వికారాబాద్ జిల్లా ఇంటర్ విద్యాధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ల సమావేశంలో అయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరానికి సంబందిచి అన్ని సబ్జెక్టులలో సిలబస్ ను త్వరగా పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు ఉదయం పూట స్టడీ హావార్స్ నిర్వహించాలని అన్నారు. చురుకైన విద్యార్థులను గుర్తించి ఎంసెట్, నీట్ ప్రవేశ పరీక్షలకనుగుణంగా శిక్షణ ఇవ్వాలన్నారు. సైన్స్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ ప్రారంభించినందున త్వరగా సిలబస్ ను పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం ద్వితీయ సంవత్సరం చదువుతూ మొదటి సంవత్సరం బ్యాక్ లాగ్ సబ్జెక్ట్ లు ఉన్న విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని అన్నారు.తరుచుగా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలని అన్నారు. ఇంటర్ విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరు రెట్టించిన ఉత్సాహంతో పని చేయాలని అన్నారు. షెడ్యూల్ ప్రకారం తరచుగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు.అదేవిధంగా ఈ విద్యా సంవత్సరం నిర్వహించిన పరీక్షా ఫలితాలను ఆయన సమీక్షించారు.ఫెయిల్ అయిన విద్యార్థుల పైన ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ సందర్భంగా అధిక పాస్ పర్సెంటేజ్ సాదించాలని ప్రిన్సిపాల్స్ కి సూచించారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాళ్ళు నర్సింహా రెడ్డి , రూపా లక్ష్మి, విజయ కుమార్ , బుచ్చి రెడ్డి , సురేశ్వర స్వామి,కుమార స్వామి, స్వర్ణ లత , వెంకటేశ్వర రావు , మాక్బొల్,సీనియర్ అసిస్టెంట్ వినోద్ జూనియర్ అసిస్టెంట్ సలీమా బేగం, ఇందిరమ్మ పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో నూతన పురపాలక సంఘ భవనాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్






అక్షర విజేత సిద్దిపేట

నూతన భవనం ప్రారంభం అనంతరం చైర్మన్ ఆకుల రజిత, కమిషనర్ మల్లికార్జున్ లను చైర్ లో కూర్చోబెట్టిన మంత్రి పొన్నం ప్రభాకర్,కలెక్టర్ మను చౌదరి ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న,వైస్ చైర్మన్ అనిత, కౌన్సిలర్లు ,సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ ఇతర ముఖ్య నేతలు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నూతన మున్సిపల్ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా పాలక వర్గానికి శుభాకాంక్షలు నేను శాసన సభ్యుడిగా అయినా తరువాత రెండు సార్లు శానిటేషన్ సిబ్బందికి సన్మానం చేసుకున్నాం.ప్రాంత అభివృద్ధికి ప్రారంభకులు బొప్పరాజు లక్ష్మీకాంత రావు, లాంటి వారంతా హుస్నాబాద్ అభివృద్ధిలో మంచి పాత్ర పోషించారు.నేను పార్లమెంటు సభ్యుడుగా ఉన్నప్పుడు హుస్నాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీ ఏర్పడ్డాయి. మున్సిపల్ పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేసి ప్రారంభించుకున్నం.ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యాలయం వేదిక కావాలి.వచ్చే ప్రజలకు మార్గదర్శకంగా అధికారులు వ్యవహరించాలి.పాత మున్సిపాలిటీ లో పోస్ట్ ఆఫీస్ ,రిజిస్ట్రేషన్ ఆఫీస్ లను తీసుకురావాలి.జిల్లా కలెక్టర్ ఆదేశాల ఇవ్వాలి మీ అభిప్రాయాలను నా ఆలోచనలను మీ ముందు ఉంచుతాం అని తెలిపారు.బొప్పరాజు లక్ష్మీకాంత రావు పేరు ఈ మున్సిపల్ భవనంకు పెడదాం పాలకవర్గం ఆమోదించాలి. బొప్పరాజు లక్ష్మీకాంత రావు నివాసాన్ని లైబ్రరీ కి పెట్టుకుందాం మొన్న విగ్రహం ప్రారంభ సమయంలో వారి కుటుంబన్ని అడిగాం. అభివృద్ధి నిరంతర ప్రక్రియ గతంలో పని చేసిన శాసన సభ్యులు ,సర్పంచ్ లు పనిచేసిన మున్సిపల్ చైర్మన్ లు ,కౌన్సిలర్ లు ,అధికారులు సమన్వయంతో నిరంతం పని చేశారు.నాలుగు జిల్లాలకు కేంద్రంగా హుస్నాబాద్ ఉంది . పక్కన కరీంనగర్ ,హనుమకొండ, సిద్దిపేట జనగాం ఉందిఇది ప్రధాన కేంద్రంగా మారాలి అని తెలిపారు.అనేక కార్యక్రమాలు తీసుకోవడానికి ముందుకు పోతున్నాం భవిష్యత్ లో టూరిజం,వ్యవసాయం, పరిశ్రమలు, ఉపాధి ,వైద్యం ఇలా అన్నిట్లో ముందించి ఇతర ప్రాంతాల వారు కూడా ఇక్కడికి వచ్చేలా అభివృద్ధి జరగాలి.భవిష్యత్ లో ఏ ఫంక్షన్ హాల్ లో ఫంక్షన్ జరిగిన హుస్నాబాద్ మున్సిపాలిటీ నుండి స్టీల్ బ్యాంక్ నుండి ఇచ్చేలా కార్యాచరణ ఏర్పాటు చేయాలి. హుస్నాబాద్ లో ఏ ఫంక్షన్ అయినా ఏ హొటల్ లో అయినా ప్లాస్టిక్ ఉండకూడదు.ఈ కార్యాచరణ గురువారం రోజు నుండ హుస్నాబాద్ సుందరీకరణ,మౌళిక వసతులు,హుస్నాబాద్ సమగ్ర డ్రైనేజీ సిస్టమ్ ఏర్పాటు చేస్తం.. దానికి నిధులు తీసుకొస్తాం.హుస్నాబాద్ ప్రధాన రహదారి లో షాప్ లోకి నీళ్లు పోయే పరిస్థితి ఉండే..ఉన్నతాధికారులను తీసుకొచ్చి అలాంటి పరిస్థితి రకౌండ కార్యాచరణ ప్రారంభించాం. నియోజకవర్గం లో ఉపాధి అవకాశాలు మెరుగుపడాలని సెట్విన్ శిక్షణ కేంద్రాన్ని తీసుకొచ్చాం.. దానిని అందరూ ఉపయోగించుకోవాలి. హుస్నాబాద్ లో హుస్నాబాద్ 150 పడకల ఆసుపత్రి వచ్చింది..మొత్తం 250 పడకల తో వైద్యరంగంలో ముందుడాలి డిగ్రీ కాలేజీలో పీజీ కోర్సులు ఉండేలా ప్లాన్ చేస్తున్నాం. వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపడాలి పశు సంపద,మత్స్య సంపద కుల వృత్తులు ప్రోత్సహించేలా కార్యాచరణ రూపొందిస్తున్నాం.సోషల్ వెల్ఫేర్,గురుకుల స్కూల్ లలో విద్యార్థులకు మెస్ ఛార్జీలు కాస్మొటిక్ చార్జీలు పెంచింది. ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ,బదిలీలు, నియామకాలు చేపట్టింది.అభివృద్ధి నిరంతర ప్రక్రియ,ఇంకా జరుగుతున్నాయి.ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు ఉంటే నా దృష్టికి తీసుకురండి. హుస్నాబాద్ ప్రాంతంలో అన్ని సమస్యలు పరిష్కారం చేయాలనే దిశగా ముందుకు పోతున్నాం.మార్కెట్ కమిటీ చైర్మన్,టెంపుల్ చైర్మన్ లు రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల్లో భాగస్వామ్యం కావాలి అని అన్నారు. అధికారులు హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధిలో మరింత భాగస్వామ్యం కావాలి నూతన భవనం ప్రారంభోత్సవం సందర్భంగా పాలక వర్గానికి శుభాకాంక్షలు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి కోసం 20 మంది కౌన్సిలర్ లకి 50 లక్షల చొప్పున పనులు ఇచ్చాం.నియోజవర్గ అభివృద్ధి కోసం కలిసి పనిచేద్దాం అని అన్నారు.

## జ్యోతిరావు పూలే ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

మంత్రి పొన్నం ప్రభాకర్



అక్షర విజేత: చిగురుమామిడి

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సమాజంలో అందరూ చదువుకోవాలనే ఆలోచన ఉన్న వ్యక్తి పూలే అని అన్నారు.జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మనమంతా ఒక ప్రతిజ్ఞ తీసుకోవాలన్నారు.మనం ఏం పని చేసిన మన పిల్లలకు ధర్మాన్ని నేర్పలన్నారు.జ్యోతిరావు పూలే నీ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు కదలాలన్నారు.అందరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సమయానికి తినాలని సూచించారు.ఇంటి పరిసరాల్లో అవసరానికి ఉపయోగపడే మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.అందరిలో మార్పు రావాలన్నారు ఆయన తెచ్చిన సంస్కరణల వల్లే మనం ఆయన విగ్రహాన్ని పెట్టుకున్నమని వారి ఆలోచన విధానం ముందుకు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలోకరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,సిద్దిపేట కలెక్టర్ మను చౌదరి ,సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్, చిగురుమామిడి తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో మధుసూదన్,కాంగ్రెస్ గ్రామ శాఖల అధ్యక్షులు ,మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీలు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### బిఆర్ఎస్ పార్టీ ధరూర్ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి



29న నిర్వహించే దీక్ష దివస్ ను బిఆర్ఎస్ పార్టీ నాయకులు విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ దారూర్ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ కార్యాలయం లో ఉదయం 9గంటలకు వికారాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అధ్యక్షతన దీక్ష దివాస్ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యతిది వికారాబాద్ జిల్లా ఇంచార్జ్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, జిల్లా మాజీ ఎమ్మెల్యే లు కొప్పుల మహేష్ రెడ్డి, పైలెట్ రోహిత్ రెడ్డి, జిల్లా పార్టీ ముఖ్య నాయకులు హాజరవుతారు.కావున ధరూర్ మండల జడ్పిటిసివైస్ ఎంపీపీ, ఎఎంసి చైర్మన్, వైస్ చైర్మన్, రైతుబంధు అధ్యక్షులు,సర్పంచుల సంఘం అధ్యక్షులు, ఎంపీ టీసీలు, మాజీ సర్పంచులు,మాజీ ఉప సర్పంచులు, సీనియర్ నాయకులు,మాజీ ప్రజాప్రతి నిధులు,బి ఆర్ ఎస్ పార్టీ మండల కమిటీ,యూత్ అద్యక్షులు,బీసీ సెల్ అద్యక్షులు,ఎస్సీ సెల్ అద్యక్షులు,మైనారిటీ సెల్ అద్యక్షులు, ఎస్టీ సెల్ అద్యక్షులు,మహిళ విభాగం అద్యక్షురాలు, కార్మిక విభాగం అద్యక్షులు,సోషల్ మీడియా అధ్యక్షులు,గ్రామ కమిటీ అధ్యక్షలు, కార్యదర్శులు, రైతుబంధు అధ్యక్షులు, కో ఆప్షన్ సభ్యులు,డైరెక్టర్లు,వార్డు సభ్యులు,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు యువ నాయకులు, బి ఆర్ ఎస్ పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్, ప్లేట్లు పంపిణీ

మాలే రామచంద్రయ్య గౌడ్ పసల మల్లయ్య గౌడ్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థి విద్యార్థులకు స్థానిక నాయకులు పసుల మల్లయ్య గౌడ్ ఆధ్వర్యంలో ప్లేట్ల పంపిణీ నిర్వహించడం జరిగింది. అదేవిధంగా స్థానిక మాలే రామచంద్రయ్య గౌడ్ హెడ్ కానిస్టేబుల్ వారి కుమారుడు మాలే నాగ వర్షిత్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా వంతుగా విద్యార్థులకు ఎప్పుడూ కూడా సహాయం చేయడానికి వెనకాడబోమని అన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి మన గ్రామానికి మంచి పేరు తీసుకు రావలసింది అని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు పాండు రంగయ్య, స్కూల్ చైర్మన్ సుధా రాములు, ఉపాధ్యాయులు కిరణ్ కుమర్, సరిత, రుక్మిణి, శివశంకర్, శ్యాంసుందర్, యాదయ్య, మహమూద్, స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ నరసింహులు, రఘుగౌడ్, జి ఆనంద్, కె రాంజి శంకర్ పసుల మల్లయ్య గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాములు వాడల బాలచంద్రయ్య బాలయ్య మల్లయ్య కిష్టయ్య నర్సింలు విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వంట సరుకులు,వండే పదార్థాలలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి





- లేకుంటే కఠిన చర్యలు
- హెచ్చరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 80వేల, 463 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- రైతు సంక్షేమమే ధ్యేయంగా జిల్లాలో ధాన్యం కొనుగోలు సమర్థవంతంగా అమలు చేస్తున్నాం
- పాపన్నపేట మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్



అక్షరవిజేత,పాపన్నపేట

ప్రభుత్వ విద్యా సంస్థల్లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో వంట సరుకులు వండే పదార్థాలలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు. గురువారం జిల్లాలోని పాపన్నపేట మండలం కొత్తపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్, వెనుకబడిన తరగతుల బాలుర వసతిగృహం, దాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి, ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వంట గదిని పరిశీలించి, మెనూ కి సరిపడా వంట సరుకులు ఉన్నాయా, మెనూ కి సరిపడా గుడ్లు ఉన్నాయా లెవా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ఈ క్రమంలో వారు స్పందిస్తూ.. మెనూ కి సరిపడా వంట సరుకులు ఉన్నాయని, ఉల్లిగడ్డలు పాడవకుండా గాలికి ఆరబెట్టినట్లు నిర్వాహకులు కలెక్టర్ కు వివరించారు.వంట సరుకులు, వండే పదార్థాలలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, శుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని కలెక్టర్ సూచించారు.అనంతరం విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ మెనూ ప్రకారం ఆహారం పెడుతున్నారా? ఉదయం అల్పాహారం ఎన్ని గంటలకు పెడుతున్నారు? అని అడిగి తెలుసుకున్నారు.ఈ నేపథ్యంలో వారు స్పందిస్తూ.. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారని, ఉదయం అల్పాహారం 8:30 గంటలకు పెడుతున్నారని విద్యార్థులు కలెక్టర్ కు వివరించారు.

అదే విధంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. అభ్యాస దీపికను కచ్చితంగా అనుసరించాలని, ప్రతి రోజూ స్టడీ అవర్స్ లో గంటన్నర పాటు తప్పనిసరిగా అభ్యాస దీపికలోని గణిత శాస్త్రాన్ని సాధన చేయాలని, ఈసారి వంద శాతం ఫలితాలు సాధించాలని, 10/10 జీపీఏ రావాలంటే ప్రతి రోజూ బడికి హాజరు కావాలని, విద్యార్థులకు సూచించారు.అలాగే ప్రత్యేక తరగతిలో వారంలో నాలుగు రోజులు గణితాన్ని సాధన చేయించాలని, ప్రతిరోజూ స్టడీ అవర్స్ లో రెండు సమస్యలను ఇచ్చి పరిష్కరించేలా చూడాలని, పాత ప్రశ్న పత్రాలను సాధన చేయించాలని టీచర్లను ఆదేశించారు.జిల్లాలో 1,80,463 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 250 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని కేంద్ర



నిర్వాహకులను హెచ్చరించారు. తాలు లేకుండా సరిచూసుకోవాలని, తేదీ, రైతు పేరు, ఫోన్ నంబర్, ధాన్యం కొనుగోళ్ళ పూర్తివివరాలతో రిజిస్టర్లలో సక్రమంగా నమోదు చేయాలని, ధాన్యం కొనుగోలు పూర్తి కాగానే అదే రోజు మిల్లులకు తరలించాలని, తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యాన్ని కాంటా పూర్తి చేసి, ఓపిఎమ్స్ లో నమోదు చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సొసైటీ చైర్మన్ త్యార్ల రమేష్,పాపన్నపేట తహసీల్దార్ సతీష్ కుమార్, రెవెన్యూ ఇన్స్ పెక్టర్ జి శరత్ కుమార్, సంబంధిత ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వార్డెన్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## పంచదారతో 10అడుగుల అద్భుత శివలింగం ఆవిష్కరణ

**భక్తితో సాధించనిది ప్రపంచంలో ఏదీ లేదు**

**భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**

అక్షర విజేత గజ్వేల్ :



శివునికి ఇష్టమైన కార్తీకమాసం పురస్కరించుకొని పంచదారను ఉపయోగించి 10అడుగుల పొడవుతో శివలింగం, త్రిషూలం , నాగదేవత, పరమేశ్వరుని చిత్రాలను అత్య అద్భుతంగా రూపొందించి రామకోటి కార్యాలయంలో గురువారం నాడు ఆవిష్కరించి ప్రత్యేకంగా పూజించి తన భక్తిని చాటుకున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజుఈ సందర్భంగా మాట్లాడుతూ భగవంతునికి ప్రసాదంగా ఉపయోగించే పంచదారతోనే చిత్రాన్ని వేషానన్నాడు. సృష్టి లయకారకుడు పరమశివుడన్నాడు. కార్తీకమాసం అంతా భక్తులు శివుని సేవలో గడుపుతారన్నారు. భక్తితో సాధించనిది ప్రపంచంలో ఏదీ లేదన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలేకు మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి ఘన నివాళులు

అక్షరవిజేత,పాపన్నపేట

మహాత్మా జ్యోతిరావుపూలే చిత్రపటానికి మెదక్ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాయకులు పట్లోళ్ల శశిధర్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. పూలే వర్థంతి సందర్భంగా గురువారం హైదరాబాదులోని టీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి ప్రతిపక్ష నాయకులు మధుసూదనాచారి, అంబర్ పేట శాసనసభ్యులు కాలేరు వెంకటేశ్, మాజీ శాసనసభ్యులు నోముల భరత్ యాదవ్ తదితరులు ఉన్నారు.



## అమిస్తాపూర్‌లో జరిగే రైతు వేడుకను విజయవంతం చేద్దాం

- ప్రజాపాలన ప్రభుత్వంలో రైతు పండుగ
- రైతులకు చేరువ కావడమే ప్రభుత్వ లక్ష్యం
- తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించాలి
- వికారాబాద్ మార్కెట్ కమిటీ కార్యదర్శి మహమ్మద్ ఫసియొద్దిన్

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి



తక్కువ పెట్టుబడి పెట్టి అధిక దిగుబడి సాధించేటట్లుగా అవగాహన కల్పిస్తారని వికారాబాద్ మార్కెట్ కమిటీ కార్యదర్శి మహమ్మద్ ఫసియుద్దీన్ అన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా రైతు పండుగ కార్యక్రమాన్ని చేపట్టనున్నామని స్పష్టం చేశారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో గల మార్కెట్ కమిటీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్నగర్ జిల్లా అమిస్తాపూర్ గ్రామంలో రైతు వేడుక కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. శుక్ర, శని వారాలలో వ్యవసాయ శాఖతో పాటు అనుబంధ శాఖలు పాల్గొంటాయని వివరించారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు లాభసాటి విధానాలు వివిధ పంట ఉత్పత్తులపై అవగాహన కల్పిస్తారు. వ్యవసాయం అనుబంధ రంగాలకు చెందిన 25 వివిధ విభాగాల ఆధ్వర్యంలో 150 స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. అందులో భాగంగా వికారాబాద్ మార్కెట్ కమిటీకి సంబంధించిన స్టాళ్లు కూడా ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్తలతో పాటు వివిధ జిల్లాల నుండి ఆదర్శ రైతులు సదస్సులో పాలు పంచుకుంటారని అన్నారు. అమిస్తాపూర్ లో జరిగే రైతు వేడుకను విజయవంతం చేయుటకు వికారాబాద్ మార్కెట్ పరిధిలోనున్న రైతులందరూ తండోపతండాలుగా తరలి రావాలని కార్యదర్శి పిలుపునిచ్చారు.

## దీక్షా దివస్ ను విజయవంతం చేయాలి..!

**గజ్వేల్ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి**

అక్షర విజేత గజ్వేల్ :



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పోరాటంతోనే తెలంగాణ కల సాకారమైందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు గజ్వేల్ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి అన్నారు.గురువారం రోజు జగదేవపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .నాడు కేసీఆర్ చేపట్టిన ఉద్యమం భావితరాలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. కేసీఆర్ తెలంగాణ కోసం ఎంతో తపించారని, దేశంలో ఉండేనాయకులందరినీ ఒకే తాటి పై తెచ్చి కేంద్ర ప్రభుత్వంమెడలు వంచి దీక్షా దివస్ లాంటి దీక్షలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందించారన్నారు.తెలంగాణలో కేసీఆర్ చేపట్టిన దీక్షా దివస్ కు ప్రత్యేకమైన చరిత్ర ఉందని తెలిపారు. 29న సిద్దిపేటలో జరగబోయే దీక్షా దివస్ లో ప్రతి ఒక్క తెలంగాణ వాది బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉద్యమకారులు, కవులు, కళాకారులు, మేధావులు ప్రజలు, పెద్ద ఎత్తున 9 గంటల 30 నిమిషాలకు సిద్దిపేట పట్టణంలోని రంగధాంపల్లి చౌరస్తా వద్ద అమరవీరుల స్థూపం వద్దకు రావాలని, అక్కడి నుండి సిద్దిపేట బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం వరకు పెద్ద ర్యాలీ ఉంటుందని తెలిపారు. ఈ ర్యాలీలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రోడ్లపై ధాన్యాన్ని పోసి ఇతరుల మరణానికి కారణం కావొద్దులి

**మర్కూక్ ఎస్ ఐ దామోదర్**

అక్షర విజేత గజ్వేల్:



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల వ్యాప్తంగా రోడ్లపై వరి ధాన్యాన్ని పోయకూడదని మర్కూక్ మండల ఎస్ ఐ దామోదర్ అన్నారు.ఈ సందర్భంగా ఎస్ ఐ దామోదర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం పోయడం వల్ల వాహనదారులు,మోటార్ సైకిల్ వాహనదారులు రాత్రి సమయాలలో అది గమనించక ప్రమాదం జరిగి చనిపోవుచున్నారని,బావి దగ్గర ఇండ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాలలో ధాన్యం పోయడానికి ఏర్పాటు చేసుకోవాలి,నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దు,రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని మోటార్ సైకిల్ వాహనదారులు తగిలి చనిపోవడం జరుగుతుందని,ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా పోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఇట్టి వడ్ల కుప్పల కారణంగా ఎవరైనా వాహనాదారులు గాయపడిన,ఇంకేమైనా సంఘటనలు జరిగిన దానికి ఆ వడ్ల కుప్పకు సంబంధించిన యజమాని బాధ్యత వహించాల్సి ఉంటుంది లేనియెడల వారి పైన తగిన చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయని,రోడ్డు ప్రమాదాల నివారణ గురించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ ఐ దామోదర్ తెలిపారు.

# బీఆర్ఎస్ పాలనలో ప్రజా సమస్యలు పట్టించుకోని పాలకులు

ప్రభుత్వ ఉద్యోగిగా చూపి నిరుపేదకు పెన్షన్ ఆపిన అధికారులు

సమస్య పరిష్కరిస్తానన్న మహేశ్వరం నియోజక వర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కెఎల్ఆర్



అక్షర విజేత మహేశ్వరం

గత బీఆర్ఎస్ హయాంలో భూ సమస్యలే కాకుండా ప్రజా సమస్యలు పరిష్కరించడంలో దశాబ్దకాలం విఫలమయ్యారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, ఆగ్రహం వ్యక్తం చేశారు. జెన్నాయిగూడ రైతు సమస్యలపై రచ్చబండ నిర్వహించిన కేఎల్ఆర్, కు ఓ నిరుపేద తన గోడు వెళ్లబోసుకున్నాడు. గాడగుట్టి సత్యనారాయణ, అనే రైతు పేరు ప్రభుత్వ ఉద్యోగిగా నమోదు అయింది. దీంతో పెన్షన్ నిలిచిపోయింది. గత పాలకులు, అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేదని వాపోయారు.దీంతో స్పందించిన లక్ష్మారెడ్డి. వెంటనే అధికారులతో మాట్లాడి పెన్షన్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ రికార్డుల్లో నమోదైన ఉద్యోగి స్థానంలో ఫించన్ లబ్ధిదారుడిగా పేరు నమోదు చేయించాలని సిబ్బందిని ఆదేశించారు.

# చండి ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో మోటివేషనల్ స్పీకర్ చేతి రాత నిపుణులు



అక్షర విజేత, శివంపేట.

అందమైన చేతి రాత రాయడం ఎలా అనే అంశం పై చండి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల కోరిక మేరకు నేడు ప్రముఖ చేతి రాత నిపుణులు, ప్రముఖ వ్యాఖ్యాత, మోటివెషనల్ స్పీకర్ సిద్దిపేట వాస్తవ్యులు ఎజాజ్ అహ్మద్ గారు చండి ఉన్నత పాఠశాల ను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు పాఠశాల విద్యార్థులకు అందమైన చేతి రాత కోసం మెలకువలు నేర్పించారు. అలాగే చందువు యొక్క ప్రాధాన్యత ను విద్యార్థులకు తెలియ చేసారు పరీక్షలలో మంచి మార్కులు రావడం కోసం చేతి రాత ప్రాధాన్యతను తెలియ చేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాద్యాయులు %ూ% దయానంద్ రెడ్డి గారు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అరుణ,గౌరీ శంకర శర్మ, సంతోష్ కుమార్ , షాబుద్దీన్ మొదలగు వారు పాల్గొన్నారు.



# ఫోర్త్ సిటీ రైతులతో కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి భేటీ

భూములకు పరిహారం సముచితంగా ఇస్తాం
అన్నదాతలతో కలిసి సహపంక్తి భోజనం చేసిన కె.ఎల్.ఆర్



అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల రైతులతో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. తుక్కుగూడ కార్యాలయంలో వారితో కలిసి మాటమంతీ సహపంక్తి భోజనం చేశారు.

ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాలపై మండిపడ్డారు. 300 ఫీట్ల రోడ్డు ద్వారా ఈ ప్రాంతంలో భూముల ధరలు పదిరెట్లు పెరిగి అన్నదాతలకు లాభం అవుతుందన్నారు. మెట్రో, వాటర్ లైన్లు కూడా పెద్దరోడ్డు ద్వారానే వేస్తామన్నారు కేఎల్ఆర్.పరిహారం ఇచ్చే విషయంలో సీఎం రేవంత్ రెడ్డి, కొత్త చట్టం, ల్యాండ్ పూలింగ్ ద్వారా సముచిత న్యాయం చేస్తారని కె.ఎల్.ఆర్,భరోసా ఇచ్చారు. ఫోర్త్ సిటీ, గ్రీన్ ఫార్మా, హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ హబ్, స్కిల్ యూనివర్సిటీ ద్వారా కొత్త పట్టణంలో అంతర్జాతీయ సదుపాయాలు ఏర్పాటు చేస్తామని లక్ష్మారెడ్డి, హామీ ఇచ్చారు. రైతులు ఎవరూ అధైర్య పడొద్దని భరోసా ఇచ్చారు.



# గ్రామీణ ప్రాంతంలో కార్పొరేట్ వైదం అందించడం చాలా సంతోషం



◆ కోటిపల్లి మండల కేంద్రంలో మెడి స్టార్ హాస్పిటల్ ప్రారంభించిన అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్, మనోహర్ రెడ్డి

అక్షరవిజేత, కోట్ పల్లి :

గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించడం చాలా సంతోషంగా ఉందని అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో డాక్టర్ స్వామి దాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడి స్టార్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో ఇలాంటి కార్పొరేట్ వైద్యం అందించాలని ఉద్దేశంతో మెడి స్టార్ హాస్పిటల్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని వారు అభిప్రాయపడ్డారు. ఈ ఆసుపత్రిలో అన్ని రకాల పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అలాగే అన్ని వ్యాధులకు సంబంధించిన డాక్టర్లు అందుబాటులో ఉంటున్నారని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మంచి వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్, కోటిపల్లి మండల్ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు మండల నాయకులు గ్రామీణ ప్రాంతాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి!



స్పెషల్ ఆఫీసర్ ప్రదీప్ సింగ్, ఎంపీడీవో నాగేశ్వర్!!

అక్షర విజేత, శివంపేట.

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశం మేరకు శివంపేట మండల స్పెషల్ ఆఫీసర్ ప్రదీప్ సింగ్, మండల అభివృద్ధి అధికారి నాగేశ్వర్ పర్యవేక్షణలో శివంపేట మండలంలోని బీసీ హాస్టల్ గోమారం, కస్తూర్బా గాంధీ వసతి గృహం శివంపేట, గిరిజన బాలుర వసతి గృహం శివంపేట, ఎస్సీ బాలుర వసతి దొంతి వసతి గృహాలను పర్యవేక్షించారు. మండల స్పెషల్ ఆఫీసర్ ప్రదీప్ సింగ్ విద్యార్థులతో మాట్లాడి భోజనం బాగుంటుందా? వసతులు ఏ విధముగా ఉన్నాయి అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కూరగాయలు సరుకులు ఉంచే స్టోర్ రూమును వంటశాలలను పరిశీలించారు. వడ్డించడానికి సిద్ధం చేసిన ఆహారాన్ని పరిశీలించారు. అనంతరం శివంపేట కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో విద్యార్థులతో కలిసి తనిఖీ అధికారులు మరియు కస్తూర్బా గాంధీ ఉపాధ్యాయులు కలిసి భోజనం చేశారు. అనంతరం ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ కూరగాయలు, సరుకులు నాణ్యత పై రాజీ పడొద్దని సూచించారు. అనంతరం శివంపేట మండల ఎంపీడీవో నాగేశ్వర్ మాట్లాడుతూ మెనూ ప్రకారం పరిశుభ్రమైన ఆహారాన్ని విద్యార్థిని విద్యార్థులకు అందజేయాలని వంట పాత్రలను, వంట రూములను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బుచ్చ నాయక్, శివంపేట కస్తూర్బా గాంధీ ప్రధానోపాధ్యాయురాలు మంజుల, శివంపేట ఎస్టి హాస్టల్ వార్డెన్ యాదగిరి, గోమారం హాస్టల్ వార్డెన్ బాల్ సింగ్, దొంతి హాస్టల్ వార్డెన్ రాజ్ కుమార్, మరియు వసతి గృహముల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలి

◆ ఎవరో చెప్పే మాయ మాటలు విని మోసపోవద్దు
◆ సీనియర్ జూనియర్ అని చూడకుండా స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలి
◆ ఏఎస్ఐ రవీందర్,మర్కూక్ పోలీస్ సిబ్బంది

అక్షర విజేత గజ్వేల్:

కేజీబీవీ మర్కూక్ పాఠశాల లో (జిసిఈసి)బాలిక సాధికారత ప్రోగ్రామ్ లో భాగంగా విద్యార్థులకు గురువారం రోజు గుడ్ టచ్ బాడ్ టచ్,యాంటీ ర్యాగింగ్,సైబర్ క్రైమ్,బాల్య వివాహాలు గురించి అవగాహన కల్పించిన ఏఎస్ఐ రవీందర్,మర్కూక్ పోలీస్ సిబ్బంది.ఈ సందర్భంగా ఏఎస్సై రవీందర్ మాట్లాడుతూ మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి,షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి,ర్యాగింగ్,ఇవిటీజింగ్, పోక్సో,షీ టీమ్స్,యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి,మరియు అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దని,సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది,మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత.చదువుకునే సమయము లో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు.ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు,డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు.చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు.పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి అవగాహన అవగాహన కల్పించడం జరిగింది.అదేవిధంగా బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను అందరికీ అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాల్యవివాహాల వల్ల అమ్మాయి,అబ్బాయి జీవితాలు నాశనం అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ నరేష్,లేడీ కానిస్టేబుల్ జ్యోతి,డబ్ల్యూ.డి డిపార్ట్మెంట్ దేబోరా రాణి,పాఠశాల ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి,తెలుగు టీచర్ శ్రీలత,అకౌంటెంట్ రోజా,మరియు విద్యార్థినులు పాల్గొనడం జరిగింది.



# చిన్నారి ప్రాణాన్ని బలిగొన్న డ్రైనేజీ

## -రామ్ నగర్ కాలనీలో అలుముకున్న విషాదఛాయలు

**అక్షర విజేత, మోర్తాడ్ :**

ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో గల 35వ వార్డు రాంనగర్ కాలనీలో మూడు సంవత్సరాల చిన్నారి ఆడుకుంటూ వెళుతూ ఇంటి ముందు ఎదురుగా గల మున్సిపల్ డ్రైనేజీలో పడి ధన శ్రీ, అనే చిన్నారి మృతి చెందింది. ఈ సంఘటన గురువారం ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో గల 35వ వార్డు రాంనగర్ కాలనీలో చిన్నారి మృతి చెందిన సంఘటన రామ్ నగర్ కాలనీ లో విషాద ఛాయలు నెలకొన్నాయి. ధనశ్రీ అనే చిన్నారి పాప మూడు సంవత్సరాలు గల చిన్నారి ఆడుకుంటూ వెళ్లి ఇంటి ఎదురుగా ఉన్న ఏడు ఫీట్ల మోకాళ్ల లోతులో గల డ్రైనేజీలో పడి మృతి చెందడం జరిగింది. ధనశ్రీ అనే చిన్నారి ఆడుతూ వెళ్లి డ్రైనేజీలో



పడ్డప్పుడు చుట్టుపక్కల ప్రాంతాల వాసులు గాని, ఇంటి కుటుంబ సభ్యులు గాని చూడకపోవడంతో, చిన్నారి డ్రైనేజీలో మృతి చెంది శవం బయటకు రావడం జరిగింది. చిన్నారి మృతికి, మున్సిపల్ అధికారులే కారణమని, బాధ్యత వహించాలని, కాలనీవాసులు డిమాండ్ చేశారు. మృతి చెందిన పాపను ఎవరు బ్రతికిస్తారని కాలనీవాసులు మున్సిపల్ సిబ్బందిని నిలదీశారు. చిన్నారి మృతి చెందడంతో తల్లిదండ్రుల బోధనలు మిన్నంటాయి. మృతి చెందిన చిన్నారి తండ్రి, తల్లి పెరికిట్ గ్రామానికి చెందిన వాసులని, మృతి చెందిన చిన్నారి తండ్రి ఆటో డ్రైవర్ గా ఆటోను నడుపుకుంటూ, చిన్నారి తల్లి బీడీలు చూడుకు, కూలి నాలి పనులు చేసుకుంటూ, ఆర్మూర్ రామ్ నగర్ లో గత ఏడాది క్రితం బ్రతుకుతెరువు కోసం, అద్దె భవనంలో నివాస నివాసం ఉంటూ, కుటుంబం పోషించుకుంటూ జీవిస్తున్నారని కాలనీవాసులు పేర్కొన్నారు. డ్రైనేజీ ముందు కల్వర్టు నిర్మించాలని, ఎన్నోసార్లు ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ కు విన్నవించడం జరిగిందని, అయినప్పటికీ పట్టించుకోకపోవడం వల్లే, ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని కాలనీవాసులు ఆరోపించారు. మున్సిపల్ కమిషనర్, జిల్లా ఉన్నతాధికారులు గాని వచ్చేవరకు, శవాన్ని అంత్యక్రియలు చేసే ప్రసక్తే లేదని కాలనీవాసులు డిమాండ్ చేశారు.

## మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు



**అక్షరవిజేత మామడ:**

ప్రజాపాలన విజయోత్సవ ఉత్సవాల సందర్భంగా మండల స్థాయిలో "ప్రత్యామ్నాయ ఇందన వనరులు" అనే అంశం పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొరిటికల్ లొ పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని షాయిస్థ భాను మండల స్థాయిలో ప్రథమ స్థానం సంపాధించి జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపికైంది,ద్వితీయ స్థానం లో అరుణావతి కేజీబీవీ మామడ,తృతీయ స్థానం లో గిరిచందన్ ఎంపికైయ్యారు .ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకట రమణరెడ్డి, సత్తన్న ,ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## నేషనల్ నెట్ బాల్ పోటీలకు ఎన్నికైన విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే



**అక్షర విజేత,చొప్పదండి:**

చొప్పదండి సోషల్ వెల్ఫేర్ లో చదువుతున్నటువంటి విద్యార్థులు జాతీయ నెట్ బాల్ పోటీలకు ఎంపికవడం తో వారిని సన్మానించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ లో ఉన్నటువంటి మిగతా విద్యార్థులు కూడా రాష్టస్తాయి, జాతీయ స్థాయి క్రీడాలలో రానించే విధంగా ప్రభుత్వవ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో క్రీడాలకి పెద్ద పీట వేస్తామన్నారు విద్యార్థులు చదువులలో రానిచడమే కాకుండా క్రీడా రంగంలో కూడా రానిచలన్నారు ఇట్టి కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు గుంటి స్వరూప శ్యాంకుమార్ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ సత్యనారాయణ విద్యార్థులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాలకు రెండు వాటర్ స్టోరేజ్ ట్యాంకులు అందజేత



**అక్షరవిజేత,చొప్పదండి:**

లయన్స్ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ చొప్పదండి ఆధ్వర్యంలో చొప్పదండి లోని జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల లో విద్యార్థిని, విద్యార్థుల సౌకర్యార్థం 2 వాటర్ స్టోరేజ్ ట్యాంక్ లను అందించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమం ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా 320జి రెండవ ఉప గవర్నర్ లయన్ మోర భద్రేశం మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి మా పర్మనెంట్ ప్రాజెక్టు లయన్స్ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ చొప్పదండి ద్వారా నిరుపేద విద్యార్థులకు విద్య కొరకు, వారి పాఠశాలలో అవసరం ఉన్న సమస్యల ను తీరుస్తామని తెలిపారు. ట్రస్ట్ అధ్యక్షులు పెద్ది లక్ష్మి కాంతం మాట్లాడుతూ 10 వ తరగతి లో ఉన్నత స్థానం పొందిన విద్యార్థులకు రివార్డులు అందిస్తామని భవిష్యత్తు లో విద్యార్థిని విద్యార్థుల కు మరిన్ని సేవలు అందిస్తామని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ పిల్లలకు ఇలా అవసరం ఉందని తెలిపిన వెంటనే మాకు ఆ అవసరం తీర్చి వాటర్ స్టోరేజ్ ట్యాంక్ లను ఏర్పాటు చేసిన లయన్స్ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ చొప్పదండి కార్యవర్గం కు లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ చొప్పదండి అధ్యక్షులు పెద్ది లక్ష్మి కాంతం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైద్యుల రాజిరెడ్డి, ముఖ్యఅతిథి జిల్లా 320జి 2వ ఉప గవర్నర్ లయన్ మోర భద్రేశం , విశిష్ట అతిథి లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి అధ్యక్షులు మహేశుని మల్లేశం, ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ సెక్రటరీ కొల్లూరి జితేందర్, కోశాధికారి వల్లాల జగన్, చొప్పదండి లయన్స్ క్లబ్ కోశాధికారి తొడుపునూరి సత్యనారాయణ,క్యాబినెట్ సభ్యులు కొల్లూరి ఆనందం,వల్లాల కృష్ణహరి, సభ్యులు తాటికొండ శ్రీనివాస్,తొడుపునూరి లక్ష్మయ్య,దూస రాము,తాటిపెల్లి అంజయ్య, సిరిపురం రాజు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు చిగురుమామిడి లో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన

### - గ్రామ పంచాయితీ భావనాల ప్రారంభోత్సవాలు




**అక్షర విజేత: చిగురుమామిడి:**

బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం చిగురుమామిడి మండలంలో పర్యటించనున్నారు.పర్యటన లో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన లు,ప్రారంభోత్సవాలు చేయనున్నారు.ఉదయం 10గం.లకు నవాబ్ పేట గ్రామంలో గ్రామ పంచాయితీ భవనాన్ని యాదవ కమ్యూనిటీ హాల్,రజక కమ్యూనిటీ హాల్ ను ప్రారంభిస్తారు. 11గం.లకు చిగురుమామిడి మండల కేంద్రం లో అంగన్ వాడీ భావనానికి భూమి పూజ చేస్తారు. అంగన్ వాడీ సెంటర్ లో శుక్రవారం సభ కార్యక్రమం లో పాల్గొంటారు.మధ్యాహ్నం 12 గం.లకు ముదిమాణిక్యం గ్రామంలో గ్రామ పంచాయితీ భవనాన్ని ప్రారంభిస్తారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**అక్షర విజేత, బాల్కొండ :**



ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టీజీ యండీసీ ఛైర్మన్, మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్ కుమార్, యూనియన్ కార్పొరేషన్ ఛైర్మన్ మానాలా మోహన్ రెడ్డి, సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ అన్వేష్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ను గురువారం రోజు వేంపల్లి గ్రామంలో లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మగ్గిడి ముత్యం రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు రాజ్ కుమార్, సొసైటీ ఛైర్మన్ జక్క రాజేశ్వర్, గ్రామ శాఖ అధ్యక్షులు చిన్న గంగారాం, గ్రామ యూత్ అధ్యక్షులు నరేష్ యాదవ్, మాజీ సర్పంచ్ జక్క గంగాధర్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మల్లయ్య యాదవ్, సీనియర్ నాయకులు మహేష్ యాదవ్, యూత్ నాయకులు దనేశ్ యాదవ్, రామకృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసిన ముస్లింలు దారుల్ ఖైర్ సొసైటీ సభ్యులు



**అక్షర విజేత,చొప్పదండి:**

చొప్పదండి లోని మణికంఠ వెంకటేశ్వర ఆలయంలో అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా దారుల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు దారుల్ ఖైర్ సొసైటీ సభ్యులు మత సామరస్యాన్ని చాటుకున్నారు. మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటే అనే భావనతో అన్నదానం చేసినట్లు తెలిపారు. సొసైటీ సభ్యులు దగ్గరుండి స్వాములకు బిక్ష జరిపించారుఇట్టి కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు డాక్టర్ అబ్దుల్ ఖుద్దుస్, ముస్లిం సంఘం మండల మరియు పట్టణ అధ్యక్షుడు, మాజీ కో ఆప్షన్ మెంబర్ జహీర్, జామా మస్జీద్ అధ్యక్షుడు అబిద్ అలి, , సయ్యద్ ఇర్ఫాన్ ఉల్ హాక్, మొహమ్మద్ రషీద్ అలీ హాసన్, షకీల్, జావీద్ ఖాన్, గౌసోద్దీన్, ఖాజా అలీ ఆలయ కమిటీ అధ్యక్షుడు బోడిగే వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు మునిగాల సుధాకర్ గౌడ్, బోడిగే వెంకన్న గౌడ్, ధర్మరాజ్, ఆలయ కమిటీ సభ్యులు కొత్తూరీ శంకర్, పిట్టల మల్లేశం, చందు, కిట్టు గౌడ్, వడ్లకొండ శ్రీనివాస్ సభ్యులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## హలో మాల - చలో హైదరాబాద్ మాలల సింహగర్జనను జయప్రదం చేయాలి



**అక్షర విజేత, మోర్తాడ్ :**

బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ జాతీయ రహదారి పక్కనే గల మహాత్మ జ్యోతిరావు విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఘనంగా, మోర్తాడ్ మండల అంబేడ్కర్ యువజన సంఘ సభ్యులు, కుల పెద్దలు, మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి, పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మోర్తాడ్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద డిసెంబర్ ఒకటవ తేదీన, హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించ తలపెట్టిన హలో మాల చలో హైదరాబాద్, మాలల సింహగర్జన గోడ ప్రతులను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అంగులీమాల మాట్లాడుతూ, మాలల అస్తిత్వము, ఆత్మగౌరవము, ఐక్యత, అభివృద్ధి, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు వ్యతిరేకంగా జరిగే మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని మోర్తాడ్, బాల్కొండ పరిసర గ్రామాల్లోని మాల యువతకు మేధావులకు, వివిధ రాజకీయ పార్టీల మాల నాయకులకు, కుల సంఘాల పెద్దలకు, మహిళలకు విజ్ఞప్తి చేశారు. మోర్తాడ్, బాల్కొండ మండలంలోని పట్టణాల నుండి, ప్రతి గ్రామం నుండి ఇంటికో మనిషి, వూరికో చొప్పున వాహనలలో వేలాదిగా, మాలల అభివృద్ధికి, ఆత్మగౌరవానికి వ్యతిరేకంగా, విధాన నిర్ణయాలు తీసుకుంటున్న రాజకీయ పార్టీల కు తగిన గుణపాఠం చెప్పేందుకై, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అడ్డుకునేందుకై,ప్రతి మాలబిడ్డ పెద్ద ఎత్తున హైదరాబాద్ కు తరలివచ్చి మాలల అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సందీప్ కుమార్, జర్నలిస్ట్ మహేష్, కవిరాజు, తదితరులు, పాల్గొన్నారు.




## గిరిజన నాయకుడు గేమ్సింగ్ నాయక్ జన్మదిన వేడుకలు!!

**అక్షర విజేత, శివంపేట.**



శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ గిరిజన సీనియర్ నాయకులు గేమ్సింగ్ నాయక్ జన్మదిన వేడుకలు, గిరిజన సోదరులు ఘనంగా నిర్వహించారు. అనంతరం గిరిజన సోదరులు మాట్లాడుతూ భగవంతుని దయవల్ల గేమ్సింగ్ నాయక్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. ఈ జన్మదిన వేడుకల్లో గిరిజన సంఘం నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు మూడ్ సూర్యం చోహన్, మండల గిరిజన నాయకులు విజయ్ సింగ్ నాయక్, ఫుల్ సింగ్ నాయక్, దుర్గా నాయక్, గన్యా నాయక్, మదన్ నాయక్, హి రా సింగ్ చౌహాన్ నాయక్, బద్దు నాయక్, తదితరులు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

## చేనేత పద్మ సమైక్య నల్గొండ జిల్లా మీడియా అధ్యక్షులుగా వెంకటేశ్వర్లు నియామకం



అక్షరవిజేత,దేవరకొండ

చేనేత పద్మ సమైక్య రిజిస్టర్ నెంబర్ 946/2019. నియామక ఉత్తర్వులు హైదరాబాద్ విడుదల చేనేత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వారి ఆదేశానుసారం చేనేత పద్మ సమైక్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరందాస్ వేణు గోపాల్ ఆదేశానుసారం నల్గొండ జిల్లా దేవరకొండ పట్టణానికి చెందిన సిరం దాస్ వెంకటేశ్వర్లు నల్లగొండ జిల్లా మీడియా అధ్యక్షులుగా నియమించడం జరిగినది ఇట్టి నియామకం తక్షణమే అమలులోకి వస్తుంది. పద్మశాలి జాతి చైతన్యం కోసం చేనేత పరిరక్షణ కోసం అవిశ్రాంత కృషి చేయాలని చేస్తారని ఆశిస్తూ మీకు హృదయపూర్వక అభినందనలు శు భాకాంక్షలు కొండ రామ మోహన్ నేత రాష్ట్ర అధ్యక్షులు తిరందాస్ వేణుగోపాల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలిపారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముగ్గుల పోటీలు




అక్షర విజేత, బాల్కొండ :

బాల్కొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రపంచ ఏయిడ్స్ దినోత్సవం సందర్భంగా రంగోళి ముగ్గుల పోటీలను జిల్లా 'ఎయిడ్స్' నియంత్రణ మండలి వై.ఆర్.జి కేర్ సంస్థ ఆద్వర్యంలో నిర్వహించిన ఈ పోటిలలో సుమారు 11 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు భట్టు రాజేశ్వర్, ఇంచార్జీ ప్రధానోధ్యాయులు ప్రశాంత్, ఉపాధాయ బృందం, పిల్లలు వై.ఆర్.జి కేర్ బృందం డి.ఆర్.పి సుధాకర్, జోనల్, సూపర్ వైజకీ ఆర్.జి రజిత, రోజా పాల్గోన్నారు. ఈ రంగోలి పోటిలో ప్రతిభ కనబరచిన మొదటి ముగ్గురికి ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో వారికి ప్రశంస వై.ఆర్.జి సుధాకర్ తెలిపారు.

## దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి!

మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్!!



అక్షర విజేత ,శివంపేట.

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేటీఆర్ పిలుపుమేరకు ,మెదక్ జిల్లా అధ్యక్షులు పద్మాదేవేందర్ రెడ్డి, నర్సాపూర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మెదక్ జిల్లా కేంద్రంలో నిర్వహించే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని మండలంలోని వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## నిజామాబాద్ జిల్లా బాలికల కబడ్డీ జట్టు ఎంపిక



అక్షర విజేత, బాల్కొండ :

ముప్కాల్ మండల కేంద్రంలోని భూదేవి ఇండోర్ స్టేడియంలో డిసెంబర్ 1 నుండి 5 వరకు ఎంపిక ఉంటుందని జిల్లా కబడి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగాధర్ రెడ్డి తెలిపారు. వచ్చే నెల డిసెంబర్ 7 నుండి 10 వరకు హైదరాబాద్ లో జరిగే 71వ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ ఛాంపియన్ షిప్ ఉమెన్స్ (బాలికల) పోటీలకు నిజామాబాద్ జిల్లా బాలికల కబడ్డీ జట్టును గురువారం సెలెక్షన్స్ చేయడం జరిగిందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగాధర్ రెడ్డి తెలిపారు. మొత్తం క్రీడాకారిణిలు 150 మంది పాల్గొనగా 20 మంది క్రీడాకారిణిలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. డిసెంబర్ 1 నుంచి 5 వరకు ముప్కాల్ భూదేవి ఇండోర్ స్టేడియంలో నిర్వహించే ప్రాబ్లమ్స్ లో 20 మంది క్రీడాకారిణిల నుంచి 12 మందిని ఫైనల్ చేస్తామన్నారు. జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షులు అంద్యాల లింగయ్య అధ్యక్షతన ఇట్టి ఎంపిక విధానం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిడిలు సురేందర్, రాజ్ కుమార్, మల్లేష్ గౌడ్, రాజేందర్, సురేష్, ప్రసాద్, అనురాధ, జ్యోతి, ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు అంజయ్య, టి.సాయన్న, జి.గంగారాం, మధుకర్, సాయిలు, రాకేష్, సంజీవ్ థామస్, ముస్కు శ్రీను, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఏఎల్ రాష్ట్ర ద్వితీయ మహాసభలను జయప్రదం చేయండి

**- ఐఏఎల్ జిల్లా నాయకులు బోనగిరి మహేందర్**



అక్షరవిజేత,కరీంనగర్:

భారత న్యాయవాదుల సంఘం ఐఏల్ రాష్ట్ర ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని బోనగిరి మహేందర్ ఒక ప్రకటనలో తెలిపారు

ఈ సందర్భంగా బోనగిరి మహేందర్ మాట్లాడుతూ నేడు దేశంలో రాష్ట్రంలో న్యాయవాదులపై దాడులు హత్యలు పెరిగిపోతున్నాయని న్యాయవాదులకు తగిన రక్షణ చట్టాలు లేవని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే న్యాయవాదుల రక్షణ కోసం రక్షణ చట్టాలను చేయాలని డిమాండ్ చేశారు ప్రజా సంక్షేమం కోసం ప్రజలకు చట్టాల హక్కుల అమలుకై నిరంతరం కృషి చేస్తూ దేశ సామాజిక పురోగతికి దోహదపడుతున్న న్యాయవాదుల జీవితాలకు గ్యారెంటీ లేదు నిధుల కేటాయింపులు లేవు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే న్యాయవాదుల అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన న్యాయవాదుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జూనియర్ న్యాయవాదులకు ప్రతి నెల 5000 రూపాయలు స్టైఫండ్ ఇవ్వాలని హెల్త్ కార్డులను 10 లక్షలకు పెంచాలని హౌసింగ్ స్కీం వృద్ధాప్యంలో ప్రవేశించిన సీనియర్ న్యాయవాదులకు సమగ్ర ఆరోగ్య పథకం సంక్షేమ నిధి పెంపు వంటి చర్యలు ప్రభుత్వం తీసుకోవాలి గ్రాడ్యుయేట్స్ టీచర్స్ కు ఉన్న మాదిరిగా శాసనమండలిలో న్యాయవాదులకు ప్రత్యేక నియోజకవర్గాలు ఏర్పాటు చేయాలి ఎస్సీ ఎస్టీ బీసీ ఈబీసీ వర్గాలకు చెందిన జూనియర్ న్యాయవాదులందరికీ లైబ్రరీ కంప్యూటర్ కోసం ఆర్థిక సహకారం అందించాలి జూనియర్ మహిళా న్యాయవాదులకు ఆర్థిక సహకారం ప్రోత్సాహం అందించాలి కోర్టు ప్రాంగణాల్లో లైబ్రరీలలో న్యాయవాదులకు కావలసిన వసతి రూములు క్లైంట్ లకు కనీస వసతులు కల్పించబడాలి ముఖ్యంగా న్యాయవాదుల సంక్షేమం రక్షణ అన్ని రకాల ప్రోత్సాహం సహకారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నది ఈ నేపథ్యంలోనే ఇండియన్ అసోషియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర ద్వితీయ మహాసభలు ఈ నెల 30 డిసెంబర్ న హనుమకొండలోని హరిత కాకతీయ హెూటల్లో నిర్వహించబడుతున్నది ఇందులో భాగంగా సెమినార్ ప్రతినిధుల సభ ఉంటుంది ఈ మహాసభలో న్యాయవాదులకు సంబంధించిన అంశాలు డిమాండ్లు సమస్యలపై చర్చించి నిర్ణయాలు తీసుకొని వాటిపై ఆ సమస్యల సాధన కోసం భవిష్యత్ కార్యచరణ రూపొందించుకోవడం జరుగుతుంది ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ మహాసభలకు న్యాయవాదులు పెద్ద సంఖ్యలో న్యాయవాదులు హాజరై జయప్రదం చేయాలని మహేందర్ కోరారు.

# ప్రతి విద్యార్థి ఆధార్ అప్డేషన్ తప్పనిసరి

**-బాల్కొండ విద్యాశాఖ అధికారి**





అక్షర విజేత, బాల్కొండ

బాల్కొండ మండల కేంద్రంలో విద్యా వనరుల కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలను, ఉపాధ్యాయుల యొక్క సమావేశం నిర్వహించారు. గురువారం తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ యొక్క ఆదేశానుసారం బాల్కొండ విద్యాశాఖ అధికారి రాజేశ్వర్ జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ అప్డేశాన్ ని రెండు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఆధార్ అప్డేట్స్ అయిన తర్వాత అపార్ జనరేషన్ చేయాలని, అలాగే డిసెంబర్ 4న జరగనున్న జాతీయ సాధన సర్వే పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు. జిపిఈపి 100 శాతం పూర్తి చేయాలన్నారు. రాజ్యాంగ అవతరణ వజ్రోత్సవాల సందర్భంగా సంవత్సర కాలం పాటు వివిధ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చే అక్షరాస్యత కార్యక్రమంలో విద్యార్థులను భాగస్వామ్యం చేయాలన్నారు. ఆపార్ ఐడి క్రియేట్ చేసేముందు విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల నుంచి అనుమతి పత్రాన్ని పొందాలన్నారు. ఆధార్ అప్డేషన్ అయిపోయిన తర్వాత ఆధార్ వాలిడేషన్ ఆ తరువాతే ఆపార్ జనరేషన్ పైన దృష్టి సారించాలన్నారు. మధ్యాహ్న భోజనంపై వరుసగా అపశృతులు చోటు చేసుకుంటున్న సందర్భంలో గురువారం ప్రభుత్వం నుండి వచ్చిన ఉత్తర్వుల ప్రకారం పాఠశాల స్థాయిలో, గురుకులాలలో, హాస్టల్లో ఆహార భద్రత కమిటిలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి శ్రీనివాస్, కిసాన్ నగర్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రాజేంద్ర కుమార్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్, కేజీబీవీ, ఎంజెపి, మైనార్టీ ప్రాథమిక ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులుపాల్గొన్నారు.

# రైతుల శ్రేయస్సు, అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం




అక్షర విజేత, మోర్తాడ్ :

రైతుల శ్రేయస్సు, అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వమని కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య, వైస్ చైర్మన్ సుంకెట్ బుచ్చన్న, కార్యదర్శి టి.మెర్సి పేర్కొన్నారు. బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండల కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టబోతున్న రైతు పండుగను పురస్కరించుకొని గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల శ్రేయస్సు అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తుందని వారన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు హామీ లను అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ఇచ్చి న హామీ మేరకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో సన్న వడ్ల ధాన్యానికి క్వింటాల్కు 500 రూపాయలు చొప్పున బోనస్ డబ్బును రైతుల ఖాతాల్లో వెనువెంటనే జమ చేయడం జరుగుతుందన్నారు. ఇచ్చిన హామీ మేరకవ, రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఇప్పటివరకు 2లక్షల రైతు రుణమాఫీ చేసిన దాఖలాలు లేవన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు 2లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వ, సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా డబ్బులను సైతం కాంగ్రెస్ ప్రభుత్వం సంక్రాంతి లోపు రైతుల ఖాతాల్లో జమ చేయనుందని వారన్నారు. కొందరికి ఇప్పటివరకు రుణమాఫీ కాకపోవడానికి, గత ప్రభుత్వ లోపాల కారణంగా 2లక్షల రుణమాఫీ అందించడంలో కొందరు రైతులకు జాప్యం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరికి రెండు లక్షల రైతు రుణమాఫీ జరిగేలా సీఎం రేవంత్ రెడ్డి పూర్తిస్థాయి సర్వే చేయించి, నివేదికను తెప్పించుకున్నారని, త్వరలోనే మిగతా రైతులకు సైతం రెండు లక్షల రుణమాఫీ జరిగితీరుతుందన్నారు. ఈనెల 28 నుండి 30 వరకు రైతులతో పాటు రైతు పండుగ అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని, ప్రతి ఒక్కరూ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.ఈనెల 30న, మహబూబ్ నగర్ లో భారీ ఎత్తున రైతుల తో రైతులతో బహిరంగ సభ ఉందని వారు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను రైతులకుఅమలు చేయడం పట్ల, సీఎం రేవంత్ రెడ్డికి, వ్యవ సాయ మార్కెటింగ్ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుకు రైతుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు రైతుల తరఫున కమ్మర్పల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు కృతజ్ఞ తలు తెలియజేశారు. సూపర్వైజర్ రాజు, రైతులు సింగిరెడ్డి ప్రతాప్, వేముల గంగారెడ్డి, పాలెపు రాజేశ్వర్, మనోజ్, పాల్గొన్నారు.

# విద్యార్థుల మరణాల పై సమగ్ర విచారణ జరిపించాలి!

- రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న ఫుడ్ పాయిజన్
- గురుకులాల్లో కొనసాగుతున్న విద్యార్థుల మరణాలు
- ఘటనలు జరిగినప్పుడే పత్రికల్లో మీడియా ముందే స్పందిస్తున్న రేవంత్ సర్కార్
- ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బామండ్లపల్లి యుగంధర్



అక్షరవిజేత,కరీంనగర్:

రాష్ట్రంలోని పలు గురుకులాల్లో విద్యార్థులు విష జ్వరాల బారిన పడి మరణిస్తుంటే మరోవైపు రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురై మరణిస్తున్నప్పటికీ రేవంత్ సర్కార్ సీరియస్ గా తీసుకోవడం లేదని అఖిలభారత యువజన సమైక్య ఏవైఎఫ్ రాష్ట్ర నేత భామండ్లపల్లి యుగంధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారురాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లు సంక్షోభం లోకి పూర్తిగా నెట్టి వేయబడ్డాయన్నారు నేడు ఉన్న విద్యార్థులు రేపు ఉంటారో ఉండరో అన్న భయంతో విద్యార్థుల తల్లిదండ్రులు బిక్కుబిక్కుమంటున్నారని అన్నారు అదేవిధంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వికటించి అనేక మంది విద్యార్థులు తనువు చాలిస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉంటున్నారని అన్నారు ఒకవైపు గురుకులాల్లో మరోవైపు ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న మరణాలపై సమీక్ష సమావేశ ఏర్పాటు చేసి దానికి గల కారణాలను రేవంత్ సర్కార్ సంబంధిత శాఖ అధికారులతో క్షేత్రస్థాయిలో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నటువంటి మరణాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలన్నారు లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తామని బామండ్లపల్లి యుగంధర్ హెచ్చరించారు.

# రాంపూర్‌లో జ్యోతిబాపూలే పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

డిచ్ పల్లి మండలం రాంపూర్ గ్రామంలో గల మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులకు కీలక సూచనలు చేశారు. ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేసేలా చూడాలన్నారు. కూరగాయలు, ఆహార పదార్థాలను ఎక్కడపడితే అక్కడ నేలపై ఉంచకుండా స్టీల్ డబ్బాలలో భద్రపర్చాలని, వాటిపై తప్పనిసరిగా మూతలు భిగించాలని, ఏ దశలోనూ ఆహారం కలుషితం కాకుండా అప్రమత్తతో వ్యవహరించాలని హితవు పలికారు.



ప్రతిరోజూ భోజనం వండడానికి ముందే ఆహార పదార్థాలు నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాలని, కాలం చెల్లిన పదార్థాలు వినియోగించకూడదని సూచించారు. భోజనం వండిన తరువాత కూడా విద్యార్థులకు వడ్డించడానికి ముందు రుచి చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. నాసిరకమైన బియ్యం, నూనె, ఇతర సరుకులు సరఫరా జరిగితే వెంటనే తహశీల్దార్ దృష్టికి తేవాలని, వాటి స్థానంలో నాణ్యమైన సరుకులను సమకూర్చేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. నిర్లక్ష్యానికి తావివ్వకుండా, మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్దిదారులకు అందజేత



**అక్షర విజేత, బాల్కొండ :**

ముప్కాల్ మండల కేంద్రంలో గ్రామ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 20 మంది బాధిత లబ్ధిదారుల కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పార్టీ మండల అధ్యక్షులు ముస్కు భూమేశ్వర్ రెడ్డి పంపిణీ చేసారు. గత ప్రభుత్వ హయాంలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు మంజూరు అయిన చెక్కులను అందజేసామన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బద్దం నర్సారెడ్డి, కట్ట మహేష్, టి.సాయన్న, సాయిలు (మాస్), జక్కుల శ్రీను, శ్రీనివాస్ గౌడ్, పూసవర్ల శ్రీనివాస్, చిన్న నర్సయ్య, శంకర్ పటేల్, రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

## ఎంపీడీవో కు ఘన నివాళులు



**అక్షర విజేత, బాల్కొండ :**

ముప్కాల్ మండంలో ఎంపీడీఓ గా విధులు నిర్వహించిన మహమ్మద్ ముజాఫరుద్దీన్ గత కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు సిబ్బంది, ముప్కాల్ గ్రామ పరిరక్షణ సమితి తదితరులు పాల్గొన్నారు.

## బోరుబావి పనులకు భూమి పూజ చేసిన ఆలయ కమిటీ

**అక్షర విజేత, బాల్కొండ :**



భీంగల్ పట్టణంలో చొక్కయ్య గుట్ట వద్ద గల అయ్యప్ప ఆలయం వద్ద నీటి సౌకర్యార్థం బోరు బావి పనులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపినా అనంతరం బోరు బావి నిర్మాణానికి భూమిపూజా జరిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కన్నె సురేందర్, ఉపాధ్యక్షులు రాంగిరి రమేష్, ఆలయ కమిటీ సభ్యులు కొండల్ శ్రీనివాస్, కేటీ శ్రీనివాస్, సదాశివ్, శోభన్ రెడ్డి, రాజునాయక్, ఈశ్వర్, కౌన్సిలర్ లు సతీష్ గౌడ్, బోదిరే నర్సయ్య, అయ్యప్ప స్వాములు, విగ్నేష్, శ్రీనివాస్, పర్సరత్నం, పోల్కం సుదర్శన్ జలెందేర్, వ్యాపారస్తులు, పలువురు నాయకులు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్సై మధుకర్ రెడ్డి కి ఘన సన్మానం!!

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే, సుదర్శన్ గౌడ్.!!**



**అక్షర విజేత, శివంపేట.**

శివంపేట నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన చల్ల మధుకర్ రెడ్డిని శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఎస్సై మధుకర్ రెడ్డిని ఘనంగా శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బ్లక్ వైస్ ప్రసడెంట్ బాసంపాలి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యషుడు మంతురి రమేష్ గౌడ్,చెంది మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్,మాజీ ఎంపీటీసీ జంగం వెంకటేష్ ,కామలయ్యగారి సత్యనారాయణ ,కామలయ్యగారి వెంకటేష్ ,ముద్దగాల్ నర్సిములు, గ్రామ అధ్యక్షులు హన్మంత్ రెడ్డి, గేమసింగ్ నాయక్ ,గన్య నాయక్, బద్దు నాయక్ ,అజిజ్ ,కొత్తపేట సారా శివ రామ గౌడ్,ఉపసర్పంచ్ లచ్చులు ,చింతకుంట శ్రీశైలం ముదిరాజ్ , కనాయకులు కార్యకర్తలు తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బహుజనుల్లో తొలి వెలుగు మహాత్మ పూలే



**అక్షర విజేత, మోర్తాడ్ :**

మోర్తాడ్ మండలంలోని మహాత్మ పూలే 134వ వర్ధంతి సందర్భంగా మండల అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షులు అంగులి మాల, ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత తొలి సామాజిక తత్వవేత్త పూలే 200ఏళ్ల క్రితమే ఆయన చేసిన గొప్ప ఉద్యమం వల్లనే బహుజనులకు విముక్తి కల్గిందన్నారు. కరుణ ట్రస్ట్ అధ్వర్యంలో పూలే వర్ధంతి సందర్భంగా పేదలకు పండ్లు పంపిణీ చేసారు. ట్రస్ట్ చైర్మన్ మహేష్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్ లో ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సందీప్, అంగులి మాల, కవి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక మాస వనభోజనాలు



**అక్షరవిజేత, దేవరకొండ**

దేవరకొండ స్థానిక పట్టణంలో ఆర్టీసీ డిపోలో కార్తీక మాస వనభోజనాలు ఏర్పాటు చేశారు ఆటపాటలతో కార్యక్రమాలు ఆర్టీసీ అధికారులు ఆఫీసర్లు ఉద్యోగులు పాల్గొని ఎంతో సంతోషంగా ఆటలు ప్రారంభించారు గెలుపు పొందిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది ఆర్టీసీ డిపో మేనేజర్ రమేష్ బాబు మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థను కాపాడుకోవాలని దేవరకొండ డిపోను రాష్ట్రంలో మొదటి స్థానంలో తీసుకురావడానికి ఇంత కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ రమేష్ బాబు అధికారులు డ్రైవర్లు కండక్టర్లు మెకానిక్ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఖీల్లా రాంమందిర్‌లో మండల పదాధికారుల సమావేశం




**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :**

నగరంలోని ఖీల్లా రాంమందిర్ లో మండల పదాధికారుల సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సంస్థగత నిర్మాణంలో భాగంగా ఖిల్లా రాంమందిర్ మండలంలో పార్టీ ఇచ్చినా టార్గెట్ కంటే ఎక్కువగా సాదారణ సభ్యత్వం చేయడం జరిగింది. సంస్థాగత ఎన్నికల భాగంగా నూతన పోలింగ్ బూత్ కమిటీలను వేసి పార్టీని మరింత పటిష్టంగా చేయాలని చెప్పడం జరిగింది. రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలో గతంలో గెలిచిన 28 సీట్ల కంటే ఎక్కువ సీట్లు గెలిచి మేయర్ స్థానాన్ని కైవసం చేసుకునేలా కార్యకర్తలు బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయలన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలో గెలుపు కార్యకర్తలు ఎలా కృషి చేశారో అలాగే కార్యకర్తలు మున్సిపల్ ఎన్నికల్లో గెలిచేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పుట్ట విరేంధర్, నాగారాజు, మఠం పవణ్, సుందర్ సింగ్ రాథోడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల సామాజిక ఉద్యమకారుడు జ్యోతిరావు పూలే!

**మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా!!**

**అక్షర విజేత ,శివంపేట.**





సమాజంలో కుల వివక్ష అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు, మహిళలకు విద్యా అవకాశాలు కల్పించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని శివంపేట మండల మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా అన్నారు.

## బిసి ల అభ్యున్నతి కోసం కృషి చేసిన జ్యోతిరావు పూలే

**అక్షర విజేత, మోర్తాడ్ :**



దళిత, బడుగు, బలహీన సామాజిక వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన మహనీయులు, ఉద్యమకారులు, మార్గదర్శి మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా భీంగల్ మండల కేంద్రంలో పూలే విగ్రహానికి భీంగల్ మండల గ్రామ,కాంగ్రెస్ నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, అణగారిన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన తొలి సామజిక ఉద్యమకారుడు, అసమానతలు రూపుమాయడానికి సమానత్వమే ధ్యేయంగా మహిళలకు విద్య అవసరమని చెప్పి, దేశంలోనే మొట్టమొదటి సారిగ బాలికలకు, పాఠశాలలు ఏర్పాటుచేసి, విద్యను అందించిన గొప్ప సంఘసంస్కర్త, స్వేఛ్ఛ, సమానత్వం అనే నినాదంతో ఆనాడు నిమ్న జాతి ప్రజలపై జరిగిన కులకుట్రలను చేదించి అట్టడుగు వర్గాల మానసిక బానిసత్వపు సంకెళ్ళ నుండి విముక్తి పొందించిన మహనీయుడనీ వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఎస్సి సెల్ అధ్యక్షులు పర్స అనంతరావు, పట్టణ అధ్యక్షులు జెజె నర్సయ్య, ఎస్టి సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్ది అవినాష్, బొర్రన్న, రాంరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

# పుల్లమొల్ల తరుణ్ కుమార్ మిస్సింగ్ కేసు నమోదు

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మహేశ్వరం పోలీసులు**



**అక్షర విజేత మహేశ్వరం**

మహేశ్వరం పీఎస్ పరిధిలోని మన్నాన్పల్లి గ్రామానికి చెందిన పుల్లమొల్ల చరణ్ కుమార్, కనిపించడం లేదంటూ, వారి తల్లి పిఎస్ లో కేసు నమోదు చేశారు, తల్లి పుల్లమొల్ల జంగమ్మ లేట్ రామచంద్రయ్య, వయస్సు: 48 సంవత్సరాలు, కులం: ఎస్సీ – మాదిగ, ఓసీసీ : లేబర్, మన్నాన్‌పల్లి గ్రామం, మహేశ్వరం మండలం, రంగారెడ్డి జిల్లా,కొల్లపడ్కల్ విలేజి, 6309287355 కుమారుడు పుల్లమొల్ల చరణ్ కుమార్ ఏ పుల్లమల్ల శివ కుమార్, వయస్సు: 16 సం క్రితం అతను 9వ తరగతి పూర్తి చేసాడు, తరువాత అతను తన చదువుకు స్వస్తి చెప్పి అక్కడే ఉన్నాడు పదిహేను రోజుల క్రితం సుమారు 10:00 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లి ఇంకా తిరిగి రాలేదు. వివరాలు 5.0" అడుగుల ఎత్తు, బ్రౌన్ కాంప్లెక్స్, ఓవల్ ముఖం, గోధుమ రంగు చొక్కా మరియు నలుపు రంగు ప్యాంటు ధరించి అతను తెలుగు భాష మాట్లాడగలడు, ఎవరికైనా కనిపిస్తే మొబైల్ నెంబర్ కు 6309287355 సమాచారం అందించాలని మహేశ్వరం పోలీసులు తెలిపారు, మహేశ్వరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు,

# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మౌలిక సమస్యలు పరిష్కరించాలి

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :**

ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్), ప్రగతిశీల మహిళా సంఘం(పిఓడబ్ల్యు) ఆధ్వర్యంలో గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యల గురించి సర్వే చేయడానికి వెళ్తే అక్కడి సిబ్బంది అడ్డుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పీవైఎల్ నిజామాబాద్ డివిజన్ అధ్యక్షులు ఎం.సాయిబాబా, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సంధ్యారాణి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాలు, సిబ్బంది కొరత, పేషెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే చేయాలని పివైఎల్, పిఓడబ్ల్యు రాష్ట్ర కమిటీలు పిలుపునిచ్చాయన్నారు. అందులో భాగంగా జిల్లా జనరల్ ఆసుపత్రికి వెళితే అక్కడి సెక్యూరిటీ సిబ్బంది, అధికారులు, డాక్టర్లు కనీసం పేషంట్లతో మాట్లాడడాన్ని అడ్డుపడటం, పోలీసులతో, సెక్యూరిటీ సిబ్బందితో దౌర్జన్యంగా బయటకు పంపడం బాధాకరమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కల్పించకుండా, డాక్టర్లు సమయపాలన పాటించకపోవడం, సరియైనటువంటి పరికరాలు లేకపోవడం, త్రాగునీరు అన్ని అంతస్తులలో అందుబాటులో ఉంచకపోవడం, పరిశుభ్రతను పాటించకపోవడం వంటి తీవ్ర సమస్యలు ఉన్నాయన్నారు. వైద్యం కొరకు వచ్చిన ప్రజలకు కనీసం సరిపడా టాబ్లెట్లు లేవన్నారు. బయట కొనుక్కోమని సిబ్బంది చెప్పడం సిగ్గుచేటన్నారు. స్ట్రెచ్చర్, వీల్ చైర్లు సరిపడా లేవన్నారు. పేషంట్లను వారి బంధువులే నడిపించుకుంటూ తీసుకెల్లె పరిస్థితి ఉందన్నారు. లిఫ్ట్ లు అన్ని పనిచేయడం లేదన్నారు. సమస్యలకు నిలయంగా మారిన జిల్లా జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు సందర్శించి సమస్యలు పరిష్కరించాలని



డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో సమస్యలు పరిష్కరించకుండా సమస్యలనూ తెలుసుకొనే అవకాశం ఇవ్వకుండా వ్యవహరించిన ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ఆసుపత్రి సమస్యలపై, ఆసుపత్రి అధికారులు సిబ్బంది వైఖరిపై ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ నాయకులు అమూల్య, రజిత, లలిత, పివైఎల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి దండు మహేష్, ఉపాధ్యక్షులు మోహన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# సంజీవరెడ్డి కాలనీలో పట్టపగలే చోరీ



**నిజామాబాద్ అర్బన్ :**

నగరంలోని నాలుగో టౌన్ పరిధిలోని గురువారం పట్టపగలే సంజీవరెడ్డి కాలనీలో చోరీ జరిగింది. సంజీవరెడ్డి కాలనీకి చెందిన శ్రీనివాస్ రెడ్డి ఇంట్లోకి దొంగలు చొరబడి బంగారం, నగదు ఎత్తుకెళ్లారు. వివరాల్లోకి వెళ్తే శ్రీనివాస్‌రెడ్డి నాయనమ్మ ఇటీవల మృతి చెందడంతో హోమం చేయించేందుకు గురువారం ఆలయానికి వెళ్లారు. తిరిగి వచ్చే సరికి ఇంట్లో దొంగలు పడినట్లు గుర్తించారు. వచ్చి చూసేసరికి 6తులాల బంగారం, 6వేల నగదు పోయినట్లు బాధితులు తెలిపారు. అనంతరం నాలుగో టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై శ్రీకాంత్ సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు.

# నేడు ప్రతిష్టాత్మకంగా 'దీక్షాదివస్'

- గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలి
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి





**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :**

'దీక్షాదివస్' కార్యక్రమాన్ని నిజామాబాద్ నగరంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి తెలిపారు. దీక్షాదివస్ కోసం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో భారీగా ఏర్పాట్లు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. దీక్ష దివాస్ సందర్భంగా ఉదయము 10 గంటలకు వినాయక్ నగర్ లో గల అమరవీరుల స్థూపానికి నివాళు లర్పించే కార్యక్రమము జరుగుతుందన్నారు. ఉదయం 10.30 నిమిషాలకు జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసిన అనంతరం అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూల మాల వేసే నివాళులు అర్పిస్తామని జీవన్ రెడ్డి తెలిపారు. ఉదయం 11 గంటలకు తెలంగాణ భవన్ లో దీక్ష దీవాస్ కార్యక్రమము జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం, ఫోటో ఎగ్జిబిషన్ చేసినట్లు ఆయన వెల్లడించారు. దీక్షాదివస్ కార్యక్రమానికి బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పట్టణ, మండల, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



# ఘనంగా జ్యోతిబాపూలే వర్ధంతి



**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :**

జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని నిజాంబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం చైర్మన్ అబ్బ గోని అశోక్ గౌడ్ తెలిపారు. జ్యోతిబాపూలే బడుగు బలహీన వర్గాల కోసం తన జీవిత త్యాగం చేశారని, సామాజిక, సంఘ సేవకర్తగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. జ్యోతిబాపూలే మహిళల కోసం ప్రత్యేక పాఠశాల నిర్వహించి వారి కోసం ఉన్నత చదువుల కోసం చదివించి అనేక మహిళలను వారి ఉన్నత ఆశయాల కోసం కోసం పోరాడాలని తెలియజేశారు. జ్యోతిబాపూలే ఆశలను తీసుకొని యువత ముందుకు రావాలని తెలియజేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జ్యోతిబాపూలే విగ్రహం దగ్గర కొంత మంది మద్యం తాగి విచ్చలవిడిగా మద్యం సీసాలను ఆ విగ్రహం చుట్టుపక్కల పాడేయంతో బీసీ నాయకులు తీవ్ర మండిపడ్డారు. దీనికి పూర్తి బాధ్యత మున్సిపల్ కమిషనర్ దేనని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం, తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం ఖండించింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు అన్న గౌడ్ నారా గౌడ్, బీసీ నాయకులు కొయ్యాడ నరసింహులు గౌడ్, నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఊర్మిల శ్రీరామ్ గౌడ్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నిజాంబాద్ జిల్లా యువజన అధ్యక్షులు కపిల్ పవర్, బీసీ నాయకులు బోడ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్ మృతి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**



నిజామాబాద్ జిల్లా ఏ.ఆర్.హెచ్.సి (649) రాథోడ్ ప్రతాప్ సింగ్ బుధవారం రాత్రి పేర్కిట్ బై పాస్ రోడ్ లో ప్రమాదంలో మృతి చెందినారు. గురువారం అంత్యక్రియలు వారి స్వగ్రామం ఫకీరాబాద్ లో జరిగాయి. ఈ సందర్భంగా ఏసిపి (ఏఆర్) నాగయ్య, ఆర్ఐ అడ్మిన్ సతీష్, ఆర్ఐ ఎంటిఓ తిరుపతి, అసోసియేషన్ అధ్యక్షులు షాకీల్ పాషా, సిబ్బంది పాల్గొన్నారు.

# బిల్లుల చెల్లింపుల్లో జాప్యానికి తావిస్తే కఠిన చర్యలు

## -కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరిగేలా వెంటదివెంట టాబ్ ఎంట్రీలు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. టాబ్ ఎంట్రీలలో నిర్లక్ష్యానికి తావిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. డిచ్పల్లి మండలం రాంపూర్ గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ గురువారం సందర్శించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించినప్పటికీ, ట్రక్ షీట్లను తెప్పించుకోవడంలో, టాబ్ ఎంట్రీలు చేయడంలో జాప్యం జరుగుతుండడాన్ని గమనించిన కలెక్టర్ కేంద్రం నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల నుండి ధాన్యం కొన్న 48 గంటల్లో వారి ఖాతాలలో బిల్లుల చెల్లింపులు జరిగేలా చొరవ చూపాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఎందుకు అలసత్వ వైఖరిని ప్రదర్శిస్తున్నారని నిలదీశారు. బిల్లుల కోసం రైతులు నిరీక్షించే పరిస్థితి ఉత్పన్నం కాకుండా సత్వరమే ఆన్లైన్లో వివరాలను నమోదు చేసేలా పర్యవేక్షణ చేయాలని స్థానిక తహశీల్దార్ కు బాధ్యతలు పురమాయించారు. ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల వివరాలను ఆరా తీసిన కలెక్టర్, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రం నుండి ధాన్యం బస్తాలు తరలించిన తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ రైస్ మిల్లుల వద్ద తరుగు పేరిట కోతలు విధించడానికి వీలు లేదని స్పష్టం చేశారు. ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా, వారు నష్టపోకుండా సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం తరలించిన రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ, వెంటనే బిల్లుల చెల్లింపులు జరిగేలా చూస్తామని అన్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

